# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 336 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ ఆదివారం 4 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-









## అక్షర శ్రామికునికి

# కన్నీటి వీడ్కోలు

విశ్వంవాయిస్ దినపత్రిక అధినేత
ఖండవెల్లి సునీల్ జాన్‌కుమార్ గారి
సోదరుడు విశ్వంవాయిస్ దినపత్రిక
మేనేజింగ్ డైరెక్టర్

## కీ॥శే॥ ఖండవెల్లి డేవిడ్ రాజు గారి

అకాల మరణానికి చింతిస్తూ
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని
ఆ దేవున్ని ప్రార్థిస్తూ...

అహర్నిశలు ఓ అక్షరానివై కదిలి
విశ్వమంతా నీ వాయిస్ వినిపించి
సమసమాజ స్థాపనకై నీ మేథస్సును ఉపయోగించి
ప్రజా కష్టాలను నీ కలంతో అధికారుల వద్దకు చేర్చి
ఇంతింతగా ఎదుగుతూ
పత్రికారంగంలో రారాజులా వెలుగొందుతూ
అంతలోనే కనుమరుగైపోయిన
మిత్రమా నీకిదే మా కన్నీటి వీడ్కోలు



## కీ॥శే॥ ఖండవెల్లి డేవిడ్ రాజు గారు

విశ్వంవాయిస్ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్


విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## కుటుంబ సభ్యులు

# ఎడిటర్ వాయిస్

## జనగణన ఎందుకు లేదు?

బ్రిటిష్ పాలనా కాలం నుంచి కూడా ప్రతి పదేళ్లకోసారి జనాభా లెక్కల సేకరణ క్రమం తప్పకుండా జరుగుతూ వస్తున్నది. 1941లో రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో కూడా అరకొరగానైనా జనాభా లెక్కల సేకరణ జరిగింది. ఎందుకంటే ఈ లెక్కల వల్ల కేవలం జనాభా ఎంత వున్నారనే విషయం మాత్రమే గాక గృహాలవారీ సమగ్ర సమాచార డేటా చేతికి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోనైతే సాగుదార్లు, వ్యవసాయ కార్మికుల వివరాలు తెలుస్తాయి. గ్రామీణ పట్టణ జనాభా ఎలా వుంది? భాష మాట్లాడే జనాభా ఎంతమంది వున్నారు? షెడ్యూలు కులాలు తెగల జనాభా ఎంత వుంది? వంటి అంశాల గురించిన ఒక చిత్రం ఆవిష్కరించ బడుతుంది. ఈ సమాచార సంపద ఆధారంగానే అన్ని స్థాయిల్లోని విధాన నిర్ణేతలు, పరిపాలకులు తమ విధానాలను రూపొందించుకోవడం వాటిని వివిధ తరగతులవారికి అనువర్తింపచేయడం జరుగుతుంది. ఉదాహరణకు జాతీయ ఆహార భద్రతా చట్టం గ్రామీణ జనాభాలో 75 శాతానికి పట్టణ జనాభాలో 50 మందికి ఈ చట్టాన్ని వర్తింపచేయాలని చెబుతున్నది. అంతేకాకుండా జనాభా లెక్కల అంచనాల ఆధారంగా ప్రకటించిన వివరాలను బట్టి కేటాయింపులు చేయాలని చెబుతున్నది. 2021 లెక్కలను తీసుకుని ఈ చట్టం కింద 81.5 కోట్ల మందికి వర్తింపజేశారు. 2024 మార్చి నాటికి సంబంధించి వేసిన ముందస్తు అంచనా ప్రకారమైతే 93 కోట్ల మందికి దీన్ని అమలు చేయాల్సి వుంటుంది. అలా జరక్కపోవడమంటే 11 కోట్ల మంది అర్హులైన వారిని సబ్సిడీ లేదా ఉచిత ధాన్యాలు అందకుండా దూరం చేస్తున్నారని అర్థం. పార్లమెంటులో, శాసనసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ కల్పించే రాజ్యాంగ సవరణ జనాభా లెక్కల తర్వాతే ఆ పని జరగాలని నిర్దేశించింది. నియోజక వర్గాల పునర్విభజన ఆ తర్వాతే జరుగుతుంది. ఇప్పుడు జనాభా లెక్కలు తీయకపోవడమంటే మహిళల రిజర్వేషన్‌ను దూరానికి నెట్టివేసినట్టే. కనీసం 2029లోనైతే ఈ పని జరగకపోవచ్చు. జనగణన లేకపోవడం వల్ల కలిగే మరో ప్రభావం ఏమంటే పట్టణీకరణ జరిగిన అనేక గ్రామాలు చట్టబద్ధంగా పట్టణ హోదా పొందలేకపోతాయి. దాంతోపాటు వాటికి వచ్చే పురపాలనా వ్యవస్థల సదుపాయాలు అందబోవు. జనాభా లెక్కలు తీయకపోవడం వల్ల కలిగే మరో హానికర పర్యవసానం ఏమంటే పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల హద్దుల పునర్విభజన జరగడానికి వుండదు. ప్రజాస్వామ్యంలో నియోజకవర్గాల హద్దుల నిర్ణయం ఎలా వుండాలంటే ప్రతి వ్యక్తి ఓటుకూ సమ తూకం వుండాలి. మరి అలాంటప్పుడు ప్రభుత్వం జనాభా లెక్కల కోసం ఉత్తర్వు ఇవ్వాలనే ఉత్సుకత ఎందుకు ప్రదర్శించడం లేదు? గత కొన్నేళ్లలో శాస్త్రీయ ప్రాతిపదికన నిర్వహించిన సంఖ్యాపరమైన సర్వేల పట్ల ఒక సాధారణ తృణీకార భావన వుండటం ఒక కారణమై వుండొచ్చు. అనేక సర్వేలను తొక్కిపెట్టడం, సర్వేల తప్పుగా మార్చడంకోసం గణాంక కొలబద్దలను మార్చడం జరిగింది.

రాజకీయాలలోనూ విధానాల రూపకల్పనలోనూ అసంబద్ధతను ప్రోత్సహించేందుకు బిజెపి, ఆరెస్సెస్‌లు ప్రయోగిస్తున్న పాచిక ఇది. దీనికి ప్రేరణ హిందూత్వ భావజాలమే. ఉదాహరణకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ 2041 జనాభా లెక్కల నాటికి ముస్లిముల తాకిడితో హిందువులు అయిపు లేకుండా పోతారని పదేపదే చెబుతున్నారు. అలాంటి అహేతుక వాదనలతోనే అస్సాంలో ముస్లిం వ్యతిరేక చట్టాలు తేవడం, చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. కనుక బిజెపి హిందూత్వ శక్తుల అశాస్త్రీయ దృక్పథానికి జనాభా లెక్కలు సమిధలవుతున్నాయి. అందువల్ల విధానాల నిర్ణయం శాస్త్రీయ సమాచారం ఆధారంగా జరగాలన్నా, సమాజంలోని పీడిత వర్గాలన్నిటికీ న్యాయం లభించేలా భరోసా కల్పించాలన్నా ఇప్పటికే ఎంతో ఆలస్యమైన 2021 జనాభా లెక్కలు పై ఏడాదిలోనే జరగాలని గట్టిగా కోరాలి. అందుకోసం సన్నాహక కృషి ఈ ఏడాదే ప్రారంభం కావాలి. అన్ని ప్రజాస్వామిక తరగతులు, ప్రతిపక్షాలు ముక్త కంఠంతో అదే కోరాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం



- పేకాట క్లబ్ లో అయన వాటా ఎంత
- 10 కోట్ల విలువైన ఇసుక కొండలు మింగేశారు
- వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం
- పేదల పక్షాన వైసీపీ పోరాటం చేస్తుంది
- కేంద్రం కులగణనతో పాటు జనగణను కూడా చేయాలి
- చంద్రబాబు పథకాలకు తిలోదకాలు ఇస్తున్నారు
- పదివేలు ఇస్తానని వాలంటీర్లను మోసం చేసిన బాబు
- నిరుద్యోగ బృతి అయినా ఇవ్వాలి
- మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

చంద్రబాబు నాయుడుకు మోసం చేయడం కొత్తమీ కాదని, తాను ఇచ్చిన హామీలన్నీ తుంగలోకి తొక్కి పథకాలకు తిలోదకాలు ఇస్తున్నారని మాజీ ఎంపీ మాజీ భరత్ రామ్ అధికార టిడిపిని దుయ్యబట్టారు. రాజమండ్రిలో స్థానిక మార్గాని ఎస్టేట్స్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వరద సహాయక చర్యలు చేపట్టడంలో అధికార తెలుగుదేశం పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. పునరావాసం సహాయక చర్యల్లో పూర్తిగా వైఫై ఎం చెందారని, గతంలో ఎప్పుడు ఇటువంటి పరిస్థితి లేదని వరద బాధితులు కలెక్టర్ నిలదీసే పరిస్థితులు దాపురించాయన్నారు.28 లక్షల అవుట్ ఫ్లో వచ్చినప్పుడే వైఎస్ఆర్ ప్రభుత్వం ఆదుకుందని అన్నారు. వి ఆర్ పురం వద్ద లైఫ్ జాకెట్ లేక ఒకరు చనిపోవడం దురదృష్టకరమన్నారు. వరద బాధితులకు రేషను, నగదు వంటి సేవలు పూర్తిస్థాయిలో అందించాలని, గతంలో తమ ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థ ద్వారా సమర్థవంతంగా వరద బాధితులకు ప్రభుత్వం తరపున సేవలు అందించేవారు అన్నారు. వాలంటీర్లకు చంద్రబాబు ?10,000 ఇస్తానని ఏకంగా వాలంటీర్నే తొలగించారని కనీసం నిరుద్యోగ భృతి అయినా ఇవ్వాలని అన్నారు.సూపర్ సిక్స్ ను చూసి భయమేస్తోందని అంటున్న చంద్రబాబు పథకాలకు తిలోదకాలు ఇచ్చారని, చంద్రబాబు ప్రజలను, మోసం చేయడం కొత్తవి కాదని ఆరోపించారు. ఎప్పటి లోగా సంపద సృష్టిస్తారో.. ఎప్పటిలోగా పథకాలు ఇస్తారో చెప్పాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన నాలుగు రోజుల్లోనే సుమారు 10 కోట్ల విలువ చేసే ఇసుక కొండలను బకాసురుల్లా మింగేసారని, కొంతమంది ఎమ్మెల్యేలు, వారి తాబేదారులు కలిసి ఇసుకను మాయం చేశారని ఆరోపించారు.కొంతమంది ఎమ్మెల్యేలు కలెక్టర్ వద్దకు వెళ్లి పేకాట క్లబ్లో నిర్వహించుకుంటామని అడుగుతున్నారని ఆరోపించారు. రాజమండ్రిలో క్వారీ సెంటర్, ఆనంద నగర్లో వందలాది మందితో పేకాట క్లబ్ లు ఆడిస్తున్నారని ఆరోపించారు. ఈ క్లబ్బుల్లో అయన వాటా ఎంతో చెప్పాలని ఆరోపించారు. చిట్ లు వెయ్యాలని వ్యాపారులను ఒత్తిడి చేసేందుకా వీళ్ళకు అధికారం ఇచ్చింది అని ప్రశ్నించారు.

### ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచి

# ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి

### గార్డ్స్ ఫర్ ఆర్టిఐ జాతీయ కన్వీనర్ వరదా నాగేశ్వరరావు



**కడియం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని గార్డ్స్ ఫర్ ఆర్టిఐ జాతీయ కన్వీనర్ వరదా నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం కడియం ఉన్నత పాఠశాలలో గార్డ్స్ ఫర్ ఆర్టిఐ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం వంటిదని, సామాన్యులు మొదలు పండితులు వరకు ప్రతి ఒక్కరూ దీని గురించి తెలుసుకోవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థినీ లకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. మహిళా కన్వీనర్ ఆకుల విజయభారతి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా తాము సాధించిన విజయాలను వివరించారు. ప్రముఖ న్యాయవాది తోరాటి వసంతరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే ప్రభువులని, వ్యవస్థలోని విషయాలన్నీ తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని అన్నారు. మహిళా న్యాయవాది శిరీష మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి హక్కులతో పాటు విధులను కూడా చేర్చిం దని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. ముద్దాల తిరుపతిరావు (అను) మాట్లాడుతూ పాలనాపరమైన నిర్వహణపరమైన అన్ని విభాగాలను సమర్థవంతంగా పనిచేయించు కోవలసిన బాధ్యత ప్రజల పైన ఉందన్నారు. ఈ పని చేయించుకునే క్రమంలో సమాచార హక్కు చట్టం పౌరులకు మార్గదర్శిగా ఉపయోగ పడుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి సమాచార హక్కు చట్టం ప్రాణవాయువు వంటిదని, ఈ చట్టం అక్టోబర్ 12, 2005 సంవత్సరంలో అమలులోకి వచ్చిందని, అయినప్పటికీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ప్రజలలోకి చేరకపోవడం విచారకరం అన్నారు. మరో ఉపాధ్యాయులు గొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రజా సేవకులైన అధికారులపై ఉందని, అదే విధంగా ఈ చట్టాన్ని బ్రతికించుకోవలసిన బాధ్యత రాజ్యాంగం ప్రకారం యజమానులైన ప్రజలపై ఉందని అన్నారు. జిల్లా కన్వీనర్ దామిశెట్టి నాగరాజు మాట్లా డుతూ ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రజా ప్రతినిధులు తమ పనులను సక్రమంగా నిర్వహిస్తే సమాచార హక్కు చట్టం ద్వారా పోరా డాల్సిన పరిస్థితి ఉండదన్నారు. అనంతరం గార్డ్స్ ఫర్ ఆర్టీఐ మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. గార్డ్స్ ఫర్ ఆర్టిఐ కడియం మండల గౌరవ అధ్యక్షులుగా తోరాటి వసంతరావు, అధ్య క్షుడిగా చిరుకూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఉండమట్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా చిక్కాల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా పల్లా వెంకట గిరి, కోశాధికారిగా నరమామిడి సాయిరాం, లీగల్ సెల్ కన్వీనర్ గా ఏ వి శిరీషా, మీడియా సెల్ కార్యదర్శిగా యండమూరి శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శులుగా వాలజీ శివకుమార్, బొంతా వీర వెంకట సుబ్రహ్మణ్యం, సంస్థ సభ్యులు ముద్దలా అను, ముత్యాల పోసికుమార్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు తిల్లపూడి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న

# బండి వీరన్న

### ముగ్గురు దివ్యాంగులకు ప్రభుత్వ పెన్షన్ వచ్చేటట్లు కృషి చేసిన బండి వీరన్న



**పి గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డా .బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా , వి . గ న్న వ ర ం మండలం ,బెల్లంపూడి గ్రామానికి చెందిన శ్రీ మహాలక్ష్మీ సేవా ఫౌండేషన్ సెక్రటరీ మరియు సామాజిక కార్యకర్త బండి వీరన్న ముగ్గురు దివ్యాంగుల కు ప్రభుత్వం నుండి ప్రతి నెల రూ .15000 పెన్షన్ వచ్చేటట్లు చేసి,గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు.బెల్లంపూడి గ్రామానికి చెందిన బండి వీర వెంకట లక్ష్మి (తండ్రి:బండి నాగేశ్వర రావు),బండి లోసి సత్య ప్రియాంక (తండ్రి: బండి సత్యనారాయణ,ప్రస్తుతం ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలో ఉంటున్నారు) మరియు ఊడుమూడి గ్రామానికి చెందిన గిడ్డి ప్రభు రత్నం (తండ్రి : వెంకట రెడ్డి) అనే ముగ్గురు దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యుల బాధలను ప్రత్యక్షంగా చూసి,వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ పెట్టి,వారు భవిషత్ లో కూడా అంగ వైకల్యంతో కోలుకోలేని పరిస్థితులలో ఉండి, 100% అంగ వైకల్యం కలిగి ఉన్నారని ,నలుగురు ప్రభుత్వ వైద్యులు ద్వారా దృవీకరించి ,సంబంధిత దృవీకరణ సర్టిఫికెట్స్ ను వైద్య ఆరోగ్య శాఖ అధికారి ద్వారా 2024 మార్చి నెలలో అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమునకు పంపించి, ఒక్కరికీ నెలకు రూ.15000 రూపాయలు చొప్పున ప్రభుత్వ పెన్షన్ వచ్చే విధముగా కృషి చేసారు.ఎన్నికల కోడ్ కారణంగా ఏప్రిల్ నుండి ఇవ్వవలసిన పెన్షన్ డబ్బులు వాయిదా వేశారు. ఈ నెల నుండి పెన్షన్ డబ్బులు ఒక్కక్కరికీ రూ.15000 చొప్పున శాంక్షన్ అవ్వడంతో, పెన్షన్ డబ్బులను శ్రీ మహాలక్ష్మీ సేవా ఫౌండేషన్ ప్రెసిడెంట్ "మరియు గ్రామ సర్పంచ్ బండి మహాలక్ష్మీ, అనిశెట్టి హేమ శంకర్, చేతుల మీదగా ఈ ముగ్గురికి ఒక్కక్కరికి రూ.15000 చొప్పున పెన్షన్ డబ్బులు ఈ రోజు వారీ ఇంటి వద్దనే అందజేయడం జరిగింది.ఊడుమూడి గ్రామానికి చెందిన గిడ్డి ప్రభు రత్నం అనే దివ్యాంగరాలుకి ప్రతి నెల రూ.15000 చొప్పున పెన్షన్ డబ్బులు రావడానికి బండి వీరన్న కు అతని స్నేహితుడు అనిశెట్టి హేమ శంకర్ ఆమె పరిస్థితులను తెలియచేసి,ఆమెకు ప్రభుత్వం నుండి రూ .15000 లు పెన్షన్ రావడానికి సహాయం చేశాడు.ప్రతి నెల రూ.15000 ప్రభుత్వ పెన్షన్ డబ్బులు వచ్చేలా చేసి,ముగ్గురు దివ్యాంగులకు ,వారి కుటుంబాలకు మేలు చేసిన బండి వీరన్న,సర్పంచ్ బండి మహాలక్ష్మీ ,హేమ శంకర్ లకు వారి తల్లిదండ్రులు ,కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ,కృతజ్ఞతలు తెలియచేశారు.

# వివిధ సమస్యలపై అందిన అర్జీలకు అధికారులు వెంటనే స్పందించాలి





**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల, మున్సిపల్ కార్యాలయాలకు వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులపై వెంటనే స్పందించి, గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగలి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో అన్ని మండలాల ఎంపీడీవోలు మున్సిపాలిటీ కమిషనర్లతో మండల, మున్సిపాలిటీ వారిగా అందిన దరఖాస్తులపై అధికారులు పరిష్కారానికి తిసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో మండల, మున్సిపాలిటీ పరిధిలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలపై వెంటనే స్పందించి, తప్పనిసరిగా గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. దరఖాస్తుకు సంబంధించిన సమస్యను ఎందుకు పరిష్కరించలేక పోవడానికి గల కారణాలు స్పష్టంగా అర్జీదారునికి తెలియపరచాలన్నారు. డ్రైనేజీ, మురికి కాలువల్లో పూడికలు తియంచడం, పారిశుద్ధ్య కార్యక్రమాల సక్రమంగా నిర్వహించడంపైన దృష్టి పెట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేల తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. హౌసింగ్ నిర్మాణాలను ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, ఇందుకు స్టేజ్ కన్వర్జేషన్ వివరాలు వారం వారం అప్డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్, సీపీవో పి త్రినాథ్, డీఆర్డీఏ పీడీ కె. శ్రీరమణి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీపీవో కె భారతి సౌజన్య, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు



**కాకినాడసిటీ విశ్వం వాయిస్ న్యూస్ :** సుషేణ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వాసుపత్రి ఆధ్వర్యం లో తల్లిపాలు వేడుకలు వేడుకలు మూడవ రోజు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో 3640 మంది పాల్గొన్నారు.ఏఎన్ఎమ్, జిఎన్ఎమ్,నర్సింగ్ అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లతో తల్లిపాలు తల్లిపాలు ముద్దు –డబ్బా పాలు వద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ ర్యాలీ సాగింది.ఈ యొక్క ర్యాలీకి ముఖ్య అతిథులుగా డిఎం అండ్ హెచ్ఓ నరసింహ నాయక్ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ లావణ్య కుమారి, పీడియాట్రి హెచ్ఓడి మాణిక్యాంబ, కాకినాడ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంవికె మాధవి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ, సీఎఫ్పివో లక్ష్మీ, వెంకట్, రోటరీ క్లబ్ టిక్కు, ఈశ్వర్, మిల్క్ బ్యాంక్ డైరెక్టర్ డాక్టర్ హర్షవర్ధన్, మేనేజర్ శివ మాధవ్, 280 అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# ఇది అట్టడుగు వర్గాల ప్రజల విజయం

### కేంద్ర కమిటీ నాయకురాలు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పీ.తాన్య హర్షం వ్యక్తం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం స్థానిక మావోభవన్ లో సిపిఐ (ఎంఎల్)న్యూ డెమొక్రసీ కేంద్ర కమిటీ నాయకురాలు పి. తాన్య పాత్రికేయులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికార మార్పిడి జరిగిన నాటి నుండి నేటి వరకు భారత దేశంలో అనేక వర్గాలు అభివృద్ధికి నోచుకోలేదు. విద్యకు, ఉపాధికి సైతం దూరంగా, వెనుకబాటుకు గురౌతూనే వున్నాయి. అడుగడుగున పోరాటాలు జ్వలిస్తూనే వున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర వెనుకబడిన సెక్షన్లు రిజర్వేషన్లను పొందడంలోనూ వివక్షకు గురయ్యాయి. వారిమధ్య పోటీ పెరిగింది. వెనుకబడిన వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రిజర్వేషన్లు అమలైన 10 సంవత్సరాల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు అంతరిస్తే రిజర్వేషన్ల అమలు అవసరం లేదన్నాడు. కానీ ఈ దేశంలో మనువాద బ్రాహ్మనిజం వేళ్లానుకుని వుండడంతో అంతరాలు అంతరించక పోగా నానాటికి పెరిగిపోయాయి. కుల, మత





వివక్ష తొలగిపోలేదు. ఆర్థిక అంతరాలు అంతరించిపోలేదు. దీనితో రిజర్వేషన్ల కొనసాగింపు అనివార్యమైంది. వర్గీకరణ పోరాటం కూడా అనివార్యంగా ముందుకొచ్చింది. సామాజిక న్యాయమే లక్ష్యంగా జరిగిన ప్రతి పోరాటంలో సిపిఐ (యం-యల్) న్యూడెమొక్రసీ భాగస్వామి అయ్యింది. అనేక నిర్బంధాలకు, అరెస్టులకు సైతం వెనుకడుగు వేయకుండా పోరాడింది. అట్టడుగు వర్గాల మధ్యన ఘర్షణ వాతావరణాన్ని నిర్మూలించేందుకు రిజర్వేషన్లలో వర్గీకరణే ఏకైక లక్ష్యంగా ఉద్యమించింది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి" (ఎమ్మార్పీఎస్) తేది. 07-07-1994 న ఏర్పడింది. నాటి నుండి నేటి వరకు సిపిఐ (యం-యల్) న్యూడెమొక్రసీ, దాని అనుబంధ ప్రజాసంఘాలు మద్దతు తెలిపి, భుజం భుజం కలిపి పోరాటాలలో భాగస్వామ్యమయ్యాయి. నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సిపిఐ (యం-యల్) న్యూడెమొక్రసీ స్వాగతిస్తోంది. వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర ప్రభుత్వం స్వాగతించి, పార్లమెంటులో ఆమోదించి చట్టం తీసుకురావాలని సిపిఐ (యం-యల్) న్యూడెమొక్రసీ డిమాండ్ చేస్తోంది. నేడు వివిధ రాష్ట్రాలలో అధికారంలో వున్న బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలు కూడా తక్షణమే రిజర్వేషన్లలో వర్గీకరణను అమలు చేయాలని, సామాజిక న్యాయాన్ని చేకూర్చాలని కోరుతున్నది. ఈ వర్గీకరణోద్యమంలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి సిపిఐ (యం-యల్) న్యూడెమొక్రసీ విప్లవాభివందనాలు తెలియజేస్తోంది.





# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 336 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ ఆదివారం 4 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-


## కుంభవృష్టిలో ఊరికి ఊరే గల్లంతు



**హిమాచల్ :** ఒక్క రాత్రిలో.. ఒకే ఒక్క కాళరాత్రి.. అప్పటి వరకు మనది అనుకున్న ఊరు అక్కడ లేదు.. మనవి అనుకున్న జంతు జాలం కొట్టుకుపోయాయి అయిన వారు అందరూ గల్లంత య్యారు. అసలక్కడ ఊరే **మిగతా 7లో..**

## అమెరికా అధ్యక్ష రేసులో మనమ్మాయ్



**వాషింగ్టన్ :** అంచనాలకు తగ్గట్లే పరిణామాలు చోటు చేసు కుంటున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలోకి డెమోక్రాట్ల అభ్య ర్థిగా రేసులోకి వచ్చిన మనమ్మాయ్ కమలా హ్యారిస్.. అధ్యక్ష **మిగతా 7లో..**

## తెరపైకి జనసేన
# సౌభాగ్య పథకం!
### బాబు, పవన్‌లకు జోగయ్య లేఖ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు, ప్రధానంగా టీడీపీ – జన సేన అలయన్స్ పై కథనాలు వస్తున్న సమయంలో నిత్యం వార్తల్లో నిలిచారు హరిరామ జోగయ్య. ఎన్నికలకు ముందు పవన్ ని నిత్యం తన లేఖలతో అలర్ట్ చేసేవారు! ఈ నేపథ్యంలో తాజాగా ఆయన చంద్రబాబు, పవన్ కల్యాణ్ లకు ఓ లేఖ రాశారు. ఇందులో కీలక విషయాలు ప్రస్తావించారు. అవును.. ఏపీ రాజకీయాల్లో.. ప్రధానంగా జనసేన ప్రస్థానం, ప్రయాణంలో జోగయ్య లేఖలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం నెలకొంది. ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తవుతోంది! ఈ క్రమంలో... ఎన్నికల వేళ టీడీపీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటీ అమలుచేసేందుకు ప్రభుత్వం పరిశీలిస్తోంది. మరికొన్ని పథకాలు ఈ ఏడాదికి లేవు, వచ్చే ఏడాది నుంచే అమలు అనే సంకేతాలు పంపించింది! మరోపక్క.. టీడీపీ సూపర్ సిక్స్ హామీలు సరేకానీ, ఎన్నికల సమయంలో జనసేన ఇచ్చిన హామీలపై మాత్రం ఎవరూ, ప్రధానంగా పవన్ కూడా నోరు మెదపడం లేదు అనే చర్చ ఏపీ ప్రజానికంలో.. ప్రధానంగా **మిగతా 7లో..**

## హామీల అమలుల్లో బాబు
# దూకుడు



మూడు హామీల అమలుకు బాబు సిద్ధం వైసీపీకి చుక్కలేనా ?

సచివాలయాలు వాలంటీర్లు సంచలన నిర్ణయం దిశగా పభుత్వం ?

చంద్రబాబుని మెచ్చుకుంటున్న కాంగ్రెస్ !

*చంద్రబాబుని గతాన్ని చూపించి అండర్ ఎస్టిమేట్ చేస్తే ఏమవుతుందో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలు నిరూపించాయి. బాబు తిరుగులేని విజయాన్ని సాధించి ఏపీకి నాలుగవ సారి సీఎం అయ్యారు.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఇక బాబు మాట ఇస్తారు కానీ హామీలు అమలు చేయరని విమర్శలు ఉన్నాయి. వాటినే నమ్ముకుని వైసీపీ కూర్చుంది. అయితే వైసీపీ కి చుక్కలు కనిపించేలా ఒకే రోజున ఏకంగా మూడు హామీలను చంద్రబాబు అమలు చేయబోతున్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఈ హామీలు అమలులోకి రానున్నాయి. అందులో మొదటిది అన్న క్యాంటీన్లు అని అంటున్నారు. ఆ రోజున ఏపీవ్యాప్తంగా వంద దాకా అన్న క్యాంటీన్లు తెరచుకుంటాయని చెబుతున్నారు. ఈ అన్న క్యాంటీన్లలో అయిదు రూపాయలకే అల్పాహారంతో పాటు రెండు పూటలా భోజనం పేదలకు దొరుకుతుంది. ఇది గతంలో టీడీపీ అమలు చేసినపుడు బ్రహ్మాండమైన స్పందన లభించింది. ఈసారి కూడా అంతకు అంత పేరు తెచ్చుకోవాలని టీడీపీ చూస్తోంది. మరో వైపు చూస్తే ఏపీవ్యాప్తంగా మరో 83 అన్నా క్యాంటీన్లను మరో రెండు నెలల **మిగతా 7లో..**

## ఆ హక్కుందా కేటీఆర్ ?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** చేతిలో అధికారం ఉంటే ఒకలా.. చేతి నుంచి పవర్ చేజారిన తర్వాత మరోలాంటి మాటలు మాట్లాడతారన్న పేరును ఇప్పటికే తెచ్చుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్.. మరోసారి తనవైపు వేలెత్తి చూపే వ్యాఖ్యలు చేశారు. ప్రతి విషయంలోనూ ప్రభుత్వాధినేతపై కస్సుమని లేచే ఆయన.. నిత్యం ఏదో ఒక సవాలు విసురుతూ ఉండటం మామూలైంది. రాజకీయం అన్న తర్వాత ఇలాంటివి మామూలే కదా? అని అనుకోవచ్చు. పదేళ్లు అధికారంలో ఉన్న వేళలో.. ఒక్క సందర్భంలో కాకుంటే ఒక్క సందర్భంలోనూ తానిప్పుడు చెబుతున్నవేమీ చేయని కేటీఆర్.. ఇప్పుడు మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ ను చేయాలని కోరటంలో అర్థం లేదు. మొన్నటికి మొన్న అసెంబ్లీ బయటకు వెళ్లి.. దారిన వెళ్లే వారిని ఆపి కరెంటు ఎవరి ప్రభుత్వంలో బాగుందో అడుగుదామా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు కేటీఆర్ వంతైంది. దొంగచాటుగా ఏదో రాసుకొని వచ్చి ఇదే జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగుల్ని మోసం చేశారని.. దానిపై చర్చకు అవకాశం కోరితే స్పీకర్ నో చెప్పారన్న కేటీఆర్.. "ఎక్కడికక్కడ కాంగ్రెస్ నేతల్ని నిలదీయాలి. స్వయంగా రాహుల్ గాంధీ అశోక్ నగర్ కు వచ్చి.. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. మీరు హామీ **మిగతా 7లో..**

## యాడ్స్‌పై క్లిక్ చేస్తే ఎరకు చిక్కినట్లే
### సైంగారెడ్డిలో సంచలన సైబర్ నేరం!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

ఇటీవల కాలంలో తరచూ సైబర్ నేరాలకు సంబంధించిన వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. కారణం ఏదైనా, మార్గం మరేదైనా.. ఆన్ లైన్ ప్రకటన లను, పరిచయాలను నమ్మడం, పెట్టుబ డులు పెట్టడం, ఆనాకా మోసపోవడ, పోలీసులకు ఫిర్యాదు చేయడం ఇటీవల పలు సందర్భాల్లో రొటీన్ గా మారిన పరిస్థితి. అలాంటి ఘటన తాజాగా సంగారెడ్డి జిల్లాలో తెరపైకి వచ్చింది. అవును... ఏ చిన్న అవకాశం దొరికినా, అవతల వ్యక్తి ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నట్లు తెలిసినా... సైబర్ నేరగాళ్లు పెద్ద పెద్ద గాళాలను సిద్ధం చేసి వదులుతున్నారు. ఒక్కోసారి భారీ వలలే విసురుతున్నారు. ఈ **మిగతా 7లో..**

## మరోసారి తెరపైకి విశాఖ మాజీ ఎంపీ
# ఎంవీవీ ఫ్యామిలీ కిడ్నాప్ కేసు!?



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వైసీపీ నేత, నాడు విశాఖ ఎంపీగా ఉన్న ఎంవీవీ సత్యనారాయణ కుటుంబ సభ్యుల కిడ్నాప్ కేసు వ్యవహారం ఏ స్థాయిలో సంచలనం అయ్యిందనే సంగతి తెలిసిందే. అయితే.. నాడు పోలీసులు ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు బయటపెట్టకుండా.. డబ్బు కోసమే కిడ్నాప్ అని తేల్చేశారనే కామెంట్లు వినిపించాయి. అధికారంలో ఉన్న పార్టీకి చెందిన ఎంపీ కుటుంబాన్ని సినీ పక్కీలో అరెస్ట్ చేయడం, పోలీసులు ఛేజ్ చేసినట్లు చెప్పడం మొదలైన విషయాలు అప్పట్లో సంచలనం! అయితే... ఈ ఘటనపై ఇప్పటికీ ఎన్నో అనుమానాలు ఉన్నాయని **మిగతా 7లో..**

## ఒంటరి అంకెలా వైసీపీ...
# కలసి కుమ్మేస్తున్నారే ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీకి ఏపీలో సింగిల్ పొలిటికల్ లైఫ్ గానే సీన్ కనిపిస్తోంది. ఆ పార్టీ ఎవరితో దోస్తీ చేయదు, ఇక దోస్తీ చేసేందుకు కూడా ఎవరూ రారు. ఇది గత పన్నెండేళ్లుగా చూస్తున్న వ్యవహారమే. వైసీపీ అధికారంలో ఉన్నా విపక్షంలో ఉన్నా ఒకటి అంకె లాంటిదే. వైసీపీ అధినాయకత్వం కూడా సింగిల్ అని సింహం అని చెప్పుకుంటూ ఉంటుంది. మరి అదే ఆ పార్టీ ఫిలాసఫీగా మారిపోయింది. మిత్రులు ఉండడంలో తప్పు లేదు. రాజకీయంగా బలం **మిగతా 7లో..**

## వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా
# రాజమండ్రి రైల్వే స్టేషన్

తూర్పు రైల్వే స్టేషన్ వైపు పూర్తిస్థాయిలో అభివృద్ధి

వచ్చే 50ఏళ్లను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక

2027పుష్కరాల నాటికి పనులు పూర్తిచేయాలని కోరాం

రైల్వే అధికారులతో సమావేశ అనంతరం మీడియాతో ఎంపీ పురందేశ్వరి





**రాజమండ్రి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమండ్రి రైల్వే స్టేషన్‌ని వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా తీర్చిదిద్దనున్నట్లు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు.రైల్వే డీఆర్ఎం నరేంద్ర పాటిల్, ఇతర రైల్వే అధికారులతో రాజమండ్రిలో శనివారం సమావేశమై దాదాపు రెండు గంటలపాటు చర్చించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొని సూచనలు, విజ్ఞప్తులు చేసారు. అనంతరం ఎంపీ పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రి స్టేషన్ అభివృద్ధికి సంబంధించి తాము ఏం ఆకాంక్షిస్తున్నామో అన్ని అంశాలను డిఆర్ఎంతో చర్చించా మన్నారు. అధికారులు వేసిన ప్లాన్లతో పాటు తమ వైపు నుంచి కూడా సూచనలు తీసుకున్నార



న్నారు. ప్రస్తుతం రోజువారీ 32వేల నుంచి 33 వేల మంది ప్రయాణికులు వస్తున్నారని అంచనా ఉందని, రాబోయే 40,50 సంవత్సరాల్లో రోజువారీ 95వేలమంది నుంచి లక్ష మంది ప్రయాణికులు వస్తారన్న అధికారుల అంచనాకు అనుగుణంగా ఈ స్టేషన్ ని అద్భుతంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఉందని **మిగతా 7లో..**

## బొత్స విషయంలో జగన్‌పై తీవ్ర విమర్శలు



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పొరపాటు చేసారా అంటే విశాఖ జిల్లా వైసీపీ నేతలు అయితే అసహనంతో రగిలిపోతున్నారు అని అంటున్నారు. పేరులోనే స్థానిక ఎన్నికలు అని ఉంటే పక్క జిల్లా విజయనగరం నుంచి బొత్సను తెచ్చి విశాఖ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడమేంటని వైసీపీ నేతలు ఒక్క లెక్కన మండిపోతున్నారు అని ప్రచారం సాగుతోంది. అసలే టీడీపీ కూటమి అధికారంలో ఉంది. పైపెచ్చు బలంగా ఉంది. ఈసారి ఎలాగైనా విశాఖ ఎమ్మెల్సీ పదవిని పొందాలని చూస్తోంది. అటువంటి వాతావరణంలో వైసీపీ అభ్యర్థి ఎంపికలో ఆచి తూచి వ్యవహరించాలి కదా అన్న మాట వినిపిస్తోంది. విశాఖ జిల్లాలో వైసీపీ నేతలు లేనట్లుగా బొత్సను దిగుమతి చేయడమేంటి అని కూడా ఫైర్ అవుతున్నారు. ఇప్పటికే విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స సతీమణి బొత్స ఝూన్సీని దించి వైసీపీ ఘోర పరాభవాన్ని మూటకట్టుకుంది. ఆనాడు కూటమి **మిగతా 7లో..**

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ ఆగస్టు/4/2024

04

www.viswamvoice.com


# సుప్రీం తీర్పుపై హర్షకుమార్ వ్యాఖ్యలు శోచనీయం

- అప్పుడు తీర్పు వస్తే ఒకలా, ఇప్పుడు తీర్పుకి మరోలా తగదు
- మాలల కోసం ఉద్యమించానని చెప్పుకునే హర్షకుమార్ అసలు మాలలకు ఏమిచేశారు..?
- హర్షకుమార్ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై మోడీ, చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్
- బ్లాక్మెయిల్ రాజకీయాలు మానుకో
- నీ స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక మా మాల సోదరులను రెచ్చగొడుతున్నావు
- మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుమర్తి చిన్న మాదిగ ఘాటుగా విమర్శలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్: :** అన్ని రాజకీయ పార్టీలు విస్మరించడంతో ఎన్నికలలో పోటీ చేసేందుకు సీటు రాక రాజకీయ నిరుద్యోగిగా మారిన జీవీ హర్ష కుమార్ మాలలను రెచ్చగొట్టి తను రాజకీయంగా లబ్ధి పొందుతామని చూస్తున్నారని మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుమర్తి చిన్న మాదిగ విమర్శించారు. శనివారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల కాలంగా ఎస్సీ వర్గీకరణకు పోరాటం సాగిస్తున్న ఎమ్మార్పీఎస్ పోరాటం పంజాబ్ సుప్రీంకోర్టులో కేసు వేసిన ఫలితంగా ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు అనుకూలమైన తీర్పు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణకు సహకరించిన ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అంశం ఇప్పటిది కాదని అన్నారు. 1965 లోనే లాల్ బహుదూర్ శాస్త్రి ఆధ్వర్యంలో లోకూర్ కమిషన్ వేసారని తెలిపారు. 1972 నుంచి మాదిగలు ఏ ప్రభుత్వం వచ్చినా తమ కు జరుగుతున్న అన్యాయం గురించి వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నారని అన్నారు. 1994 కంటే ముందుగా కాంగ్రెస్ నాయకులు సదాలక్ష్మి ,నంది ఎల్లయ్య మందా జగన్నాథం తదితరులు అనేక బహిరంగ సభలు పెట్టి మాదిగల కు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని ఉద్యమం చేశారని గుర్తు చేశారు. 1994లో మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమం చేపట్టిందని తెలిపారు. ఆ ఫలితంగా 1996లో అనుకూలంగా నిర్ణయం తీసుకుని1997లో ఎస్సీ వర్గీకరణ చంద్రబాబు నాయుడు అమలు చేయగా వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని హైకోర్టు కి మాలలు వెళ్తే వర్గీకరణ కొట్టేసిందని ఆ తర్వాత 2000 సంవత్సరంలో అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్రపతి కే ఆర్ నారాయణ ఆధ్వర్యంలో ఆర్డినెన్స్ తెచ్చి వర్గీకరణ అమలు చేశారని వివరించారు. అమలాపురం ఎంపీగా రెండుసార్లు పోటీ చేసిన జీవి హర్ష కుమార్ మాదిగల ఓట్లు లేకుండానే గెలిచారా అని ప్రశ్నించారు. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 2.5 లక్షల పైగా మాలలు ఉండగా హర్ష కుమార్ ఎంపీగా సమైక్యాంధ్ర పార్టీ తరఫున పోటీ చేసినప్పుడు కేవలం 9 వేల 930 ఓట్లు వచ్చాయని అన్నారు. దీనిని బట్టి హర్ష కుమార్ ను మాలలు కూడా నమ్మలేదని విమర్శించారు. దళితుల ఓట్లతో నెగ్గిన హర్ష కుమార్ దళితుల ప్రయోజనాల కోసం చేసింది ఒకటి లేదని అన్నారు. హర్ష కుమార్ ను అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచిన సందర్భంలో మంద కృష్ణ మాదిగ మరియు మాదిగలంతా హర్ష కుమార్ కు మద్దతుగా జైలుకు వచ్చి పరామర్శించారని గుర్తు చేశారు. హర్ష కుమార్ దుర్మార్గపు ఆలోచనలతో మాల, మాదిగలలో విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. 2010లో సుప్రీంకోర్టు పంజాబ్ వేసిన కేసులో 2020 అరుణ్ మిశ్రా జడ్జిమెంట్ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అన్నారు. మాజీ కార్పొరేటర్ కోరుమిల్లి విజయ శేఖర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న ఉద్యమం సుప్రీంకోర్టు తీర్పుతో ఫలించింది అని అన్నారు. ఈ తీర్పు ఏ ఒక్క కులానికి సంబంధం లేదని జనాభా దామాషా ప్రకారం ఎవరికి రావాల్సిన మాట వారికి వస్తుందని వివరించారు. మాజీ ఎంపీ జీవి హర్ష కుమార్ తన రాజకీయ స్వప్రయోజనాల కోసం దీనిని వాడుకుంటున్నారని అన్నారు. హర్ష కుమార్ ఎన్నికలలో పోటీ చేసి మా సామాజిక వర్గం వారు మాత్రమే ఓట్లు వేయండి అని అడగగలరా అని ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు దొండపాటి కృష్టాఫర్ మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీన మాదిగలకు స్వాతంత్రం వచ్చిన రోజు అని అన్నారు. అన్ని రాష్ట్రాల్లో జరుగుతున్న ఉద్యమలకు వర్తిస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అసెంబ్లీలో ప్రవేశపెట్టి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చాపల చిన్న రాజు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలు కాలంగా పలుపెరగని పోరాటం చేసిందని అన్నారు. ఆగస్టు 1వ తేదీన దేశంలోనే అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడం శుభ పరిణామం అని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగ మాదిగ ఉపకులాలు లబ్ధి పొందుతాయి అని తెలిపారు. వర్గీకరణకు ఉద్యమాలు చేసిన మంద కృష్ణ మాదిగ కు, వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్న అనేక మాదిగ సంఘాలకు ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో ఎల్లబెల్లి ఝాన్సీ, రాచర్ల మురళి,మధు పౌరోజు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాధ్యమాల్లో తమపై దుష్ప్రచారం

## ఎస్పీకి ఫిర్యాదు చేస్తాను... నాపై ఎటువంటి కేసులు లేవు



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** తనను మోసగించిన వారిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తానని అలాగే తనపై కేసులు నమోదు చేసి జైలులో ఉంచారంటూ చేస్తున్న దుష్ప్రచారంలో ఎంత మాత్రం నిజం కాదని సాయి సిరి టెక్నాలజీస్ సీఈవో కొప్పిశెట్టి షణ్ముఖ్ సుదర్శన్ అన్నారు. తనను వ్యాపార పరంగా బెదిరించి తన సంస్థను లాక్కున్న కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామానికి చెందిన గీసాల శ్రీనివాస్ అతని కుమారులు ఆనంద్, వీరబాబులపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు సుదర్శన్ తెలిపారు. తనపై కేసు పెట్టారని జైల్లో ఉంచినట్లుగా సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం పాల్పడుతున్న ఈ ముగ్గురి తీరును ఖండిస్తూ శనివారం కాకినాడలో స్థానికంగా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తాను సుమారు 8ఏళ్ల నుండి హైదరాబాదులో సాయిసిరి టెక్నాలజీ సంస్థను ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు కోచింగ్ ఇచ్చి ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా చేసుకున్నానన్నారు. 2022లో కాకినాడలో గీసాల శ్రీనివాస్ అతని కుమారులు ఆనంద్, వీరబాబులతో ఒక బ్రాంచ్ని ఏర్పాటు చేశానన్నారు. కొద్దిరోజులు బాగానే నడిచిన తర్వాత వారు అవకతవకలకు పాల్పడుతున్నారని తాను గుర్తించి అడగడంతో నాటి నుండి బెదిరింపులకు దిగారన్నారు. తనను తన భార్య రేఖని ఇంటికి పిలిచి సంస్థకు మీకు ఎటువంటి సంబంధం లేదని ఇక్కడ నుంచి వెళ్ళు అని లేని పక్షంలో చంపేస్తామని బెదిరించడంతో తాము అక్కడ నుంచి వెనుతిరిగామన్నారు. అప్పటి నుంచి వీరు కొందరు వ్యక్తుల ద్వారా బెదిరింపు ఫోన్లను చేస్తూ ఇబ్బందులు పెట్టడంతో తనను అరెస్టు చేని కేసు నమోదు చేశారని ప్రచార మాధ్యమాలలో ప్రచారం చేస్తున్నారని సుదర్శన్ చెప్పారు. తన పరువుకు భంగం కలిగించడంతో వారిపై పరువు నష్టం దావా వేస్తానని సుదర్శన్ చెప్పారు. సుదర్శన్ భార్య రేఖ మాట్లాడుతూ తనను ఇంటికి పిలిచి ఇంతవరకు ఎనిమిది మందిని చంపానని నిన్ను చంపితే తొమ్మిది వ్యక్తివి అవుతావంటూ గీసాల శ్రీను బెదిరించారని రేఖ తెలిపారు. అలాగే తన ద్వారా సుదర్శన్, సాయి సిరి సంస్థపై దుష్ప్రచారం చేయిస్తున్నారంటూ తెలంగాణకు చెందిన రమేష్ అనే యువకుడు పేర్కొన్నారు. ఇందులో అక్రమాలు తాము చేయలేదని తమను మోసం చేసిన గీసాల శీను అతని కుమారులు ఆనంద్, వీరబాబులపై చర్యలు తీసుకోవాలని సుదర్శన్, అతని భార్య రేఖ, రమేష్లు విజ్ఞప్తి చేశారు.o

### శ్రీఅమ్మఒడి సేవా తరంగిణి సారధ్యంలో 108 ఆలయాలలో

# 108 ఉచిత శ్రీనివాస కల్యాణోత్సవాలు

## ఏడాదిపాటు నిర్వహణ - దరఖాస్తులకై ఆహ్వానం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ చిన్న జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో శ్రీ అమ్మఒడి సేవా తరం గిణి ఆధ్వర్యంలో శ్రీ అమ్మ ఒడి సేవా తరంగిణి స్థా పించి 12 వసంతాలు పూర్త యిన సందర్భంగా శ్రీవారి పుష్కర మహెూత్సవాలలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా ముఖ్య%శీ%గా రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ ప్రాంతాలలో ఒక సంవత్సర కాలం పాటు 108 ప్రాంతాలలో 108 ఆలయాల వద్ద 108 ఉచిత శ్రీనివాస కల్యాణ మహెూత్సవాలు చేయాలని సంకల్పించింది. ఈనేపథ్యంలో స్థానిక గణేష్ చౌక్ లోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సేవా తరంగిణి అధ్యక్షులు విజయ స్వామి మాట్లాడుతూ, 9989032311,8520034741ఫోన్ నెంబర్లకు కాల్ చేసి, దరఖాస్తును పొంది ఆగస్టు 31 ,2024 తేదీ లోపు పూర్తి చేసి, పంపించాలని సూచించారు. కార్యదర్శి శివ స్వామి మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులలో ఇప్పటి వరకు శ్రీనివాస కళ్యాణం జరగనటువంటి, వార్డులలో, గ్రామాలలో వున్న చిన్న దేవాలయాలకు ముందు ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశిష్ట అతిథి మాజీ యం.ఎల్. సి.ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ లోక కల్యాణం కోసం సేవా తరంగిణి చేపట్టిన ఈ దివ్యమైన 108 కల్యాణాలకు తమ వంతు సహకారం ఎల్ల వేళలా వుంటుందన్నారు. ఈసందర్భంగా గోడ పత్రిక ఆవిష్కరణ చేసారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 108 కల్యాణాల స్వాగత సమితి అధ్యక్షులు హారిక నర్శిపల్లి ఆహ్వాన పత్రాలను ఆవిష్కరిస్తూ, భారతీయ సంస్కృతి కి కీలకమైన కుటుంబ వ్యవస్థకు ఆధారమైన వివాహ వ్యవస్థ వైభవం,గొప్పతనం యువత కు తెలిసే విధంగా సమాజంలో తెలుపుటకు ఈ కల్యాణాలు సేవా తరంగిణి జరుపు తున్నారని అభినందించారు. భారతీయ సంస్కృతి సముద్ధరణ సంస్థ,కార్యదర్శి ప్రముఖ న్యాయవాది,108 కల్యాణ మహెూత్సవముల సలహా మండలి కర్త పాలకొల్లు. శ్రీనివాస రావు మాట్లాడుతూ తమ ఆలయం వద్ద కల్యాణం జరగాలని కోరుకున్న వారు ఒక పది మంది సభ్యులు కలిసి కల్యాణం నిర్వహణకు సిద్ధంగా ఉండాలన్నారు. 108 కల్యాణ మహెూత్సవముల పర్యవేక్షణ సమితి అధ్యక్షులు ముత్తంగి.బుచ్చి రామయ్య స్టిక్కర్లను ఆవిష్కరిస్తూ, దరఖాస్తులు పెట్టిన ఆలయాలకు సేవా తరంగిణి ద్వారా శ్రీవారి పుష్కర మహెూత్సవ పర్యవేక్షణ సమితి ప్రత్యక్షంగా వచ్చి పరిశీలన చేసి కళ్యాణం జరపడానికి కావలసిన నియమ నిబంధనలు తెలియజేసి తేదీని ఖరారు చేస్తామని అన్నారు. తనవంతు సాయం కూడా అందిస్తానన్నారు. శ్రీరామ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు 108 కల్యాణముల నిర్వహణ సమితి అధ్యక్షులు గండేపూడి.సురేష్ మాట్లాడుతూ సనాతన ధర్మ ప్రచారం కొరకు చేస్తున్న ఈ దివ్యమైన 108 ఉచిత కల్యాణాల కార్యము సేవా తరంగిణి నియమ నిబంధనలకు లోబడి మాత్రమే వుంటుందని ,కోరుకున్న వారందరూ దరఖాస్తులు పెట్టవచ్చని తెలిపారు.దొడ్డా వెంకట కృష్ణ, అజ్జరపు రమేష్, ఉండవిల్లి బంగార్రాజు , లేళ్లపల్లి శ్రీ సాయి భరద్వాజ్ కుమార్,పిర్ల మణికంఠ స్వామి,పోలి నాయుడు ,లంక చిన్నబాబు , చారుగుల్ల వెంకట రమణ,నాగమణి, దుర్గా భవాని,కురుమల్ల నాగ వెంకట ధనలక్ష్మి, సభ్యులు ఆలికాని శంకర్రావు, వంగపండు లక్ష్మి నారాయణ,ఇలపండ ఆనంద్ కుమార్,బెల్లాల శ్రీమన్నారాయణ రెడ్డి, మేడిశెట్టి శ్రీదేవి, పిన్నింటి. హేమలత, జ్ఞానేశ్వరి,రావిపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలపై విచారణ చేయండి

## తెదేపా మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో సాంక్షన్ చేయబడి పూర్తిగాని పథకాల విషయంలో, 2019- 24 మధ్యలో రాజానగరం నియోజకవర్గంలో జరిగిన కొన్ని అవినీతి అక్రమాలపై విచారణ చేయమని పూర్వపు తెలుగుదేశం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ కూటమి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని కోరారు. జై కా నిధులపై విచారణ, తోర్రిగడ్డ లైనింగ్ పూర్తి చేయమని, బొబ్బిలంక నుండి సీతానగరం వరకు జరిగిన రోడ్డు వెడల్పు,కోరుకొండ నుండి ముగ్గులవరకు జరిగిన రోడ్డు వెడల్పు పనులకు తీసుకువచ్చిన గ్రావెల్, ఇంటి స్థలాలకు మెరక పేరుతో తీసుకొచ్చిన మట్టిలో జరిగిన అక్రమాలు, బొబ్బిలంక- ములకల్లంక బ్రిడ్జి విషయంలో ధ్వంసం చేసిన గోదావరి మంచినీటి పైపులు పునరుద్ధించమని ఆయన కోరడం జరిగింది.

# ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజక వర్గం కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా ఎన్డీయే కూటమి ముందుకు సాగుతుంది. మరొక ఎన్నికల హామీ నిలబెట్టుకునే క్రమంలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఎన్డీయే కూటమి తిరిగి అమల్లోకి తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు సీతానగరం మండలంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకములు, మరియు బ్యాగులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కళాశాల విద్యార్థులకు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ విద్యార్థులకు పుస్తకాలను అందజేసారు.అనంతరం కళాశాల సిబ్బంది బత్తుల బలరామకృష్ణకు చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### వరద బాధితులకు అండగా

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

## రైసు.కూరగాయలు నిత్యవసర సరుకులు అందజేత



**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి వరద బాధితులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పి. గన్నవరం మండల పరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి అన్నారు. మండలంలోని వై. కొత్తపల్లి, కే. ముంజ వరం, ముం గండ పాలెం గ్రామాలలో గోదావరి వరద బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ బియ్యం, నిత్యవసర సరుకులను ఆమె ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వరద బాధితులను విస్మర్శించిందని. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి బాధితులకి అండగా నిలుస్తాదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, తెదేపా మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, సర్పంచ్ శృంగవరపు లక్ష్మణరావు, ఎంపిటిసి షేక్ దొరబాబు, నాయకులు సంసాని పెద్దిరాజు, అడ్డగల్ల సిరిజ్యోతి.మట్టపర్తి రామకృష్ణ, యడ్ల ఏసు భాస్కరరావు, గుత్తుల రామకృష్ణ, తాటికాయల శ్రీను, దైవాల రాంబాబు, గిడ్డి వెంకటేష్, పోలిశెట్టి సత్యనారాయణ, మట్టపర్తి శ్రీను, దొమ్మేటి వెంకటేశ్వర రావు, యర్రంశెట్టి తాతకాపు, అడ్డగళ్ల సిరి సతీష్, గనిశెట్టి శ్రీనివాసరావు, మోకా ప్రసాద్, దోమ్మేటి సత్తిబాబు, తెలగాని కనక రాజు, పాలూరి ఫణి, యర్రంశెట్టి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంబాజీపేటతో పాటు కొత్తపేట, ముమ్మిడివరం మార్కెట్ యార్డులలో కొప్రా కొనుగోలు కేంద్రాలు

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కోనసీమ అనగానే కొబ్బరి ఉత్పత్తికి ప్రధాన కేంద్రమని, నాణ్యమైన కొబ్బరిని ఉత్పత్తి చేయ డంలో ఈ ప్రాంతంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటా యని, ఈ ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే కొబ్బరికి దేశంలోనే అధిక డిమాండ్ ఉంటుందని,ఎన్డీఏ ప్రభుత్వం రైతుల నుండి కొబ్బరిని (కోప్రా) కనీస మద్దతు ధరలకు మార్కెట్ యార్డ్ ల ద్వారా కొనుగోలు చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మార్కెట్ యార్డ్ లో కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసు,ఏపీ ఆయిల్ ఫెడ్ ఇన్చార్జ్ మేనేజర్ యు సుధాకర్ లతో కలిసి నాఫెడ్ – ఆయిల్ ఫెడ్ ద్వారా కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొబ్బరి రైతులకు లాభాలు సమకూర్చాలనే ఉద్దేశంతో ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వం కొప్రా కొనుగోలు కేంద్రాలను నెలకొల్పిందని, మన రాష్ట్రంలో కొప్రా కనీస మద్దతు ధర రూ.11.160లు, బాల్ కోప్రా కనీస మద్దతు ధర రూ.12,000లుగా నిర్ణయించుగా,ఇప్పటి వరకు జిల్లాలో అంబాజీపేటలో మాత్రమే ఉన్న కొనుగోలు కేంద్రాన్ని రైతుల సౌకర్యార్థం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంబాజీపేటతో పాటు కొత్తపేట,ముమ్మిడివరం మార్కెట్ యార్డులలో కొప్రా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు వెల్లడించారు.ఈ కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీలు గోడౌన్లు,తూకాలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు.ప్రభుత్వం మార్కెట్ యార్డుల ద్వారా కోప్రా ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలను కొబ్బరి రైతులు ఉపయోగించుకుని మద్దతు ధరతో లాభాలు పొందవచ్చునని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో బూసి జయ లక్ష్మి భాస్కరావు, మార్గాన గంగాధర్, గుడ పాటి రమాదేవి,ధరణాల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాస్,పాలూరి సత్యనందం, కంఠంశెట్టి చంటి, వాసంశెట్టి సత్యనారాయణ, ఎన్డీఏ కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



### అయ్యన్నపాత్రుడు స్పీకర్ కావడం

# నర్సీపట్నం అదృష్టం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకరుగా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం నర్సీపట్నం నియోజకవర్గం ప్రజల అదృష్టంగా భావించ వచ్చని జ్యోతుల శ్రీనివాసు అన్నారు. అయ్యన్నపాత్రుడిని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు మర్యాద పూర్వకంగా కలిశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని ఆయన స్వగృహానికి శుక్రవారం సాయంత్రం పొద్దు పోయాక వెళ్ళి కలిసి శాలువాతో సత్కరించి పూవ్వుల చెండును అందించారు. అనంతరం అయ్యన్నపాత్రుడు నాయకత్వ పటిమ గురించి శనివారం ఓ పత్రికా ప్రకటనలో శ్రీనివాసు వెల్లడించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవజ్ఞులైన అయ్యన్నపాత్రుడు 1983 వ సంవత్సరం నుండి రాజకీయాల్లో ఉంటూ తెలుగుదేశం పార్టీ తరఫున పలుమార్లు శాసన సభ్యులుగా, పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక అయ్యారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసిన వారిలో నర్సీపట్నం నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ రాజాన సూర్య చంద్రరావు, దుర్గాడ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వెలుగుల సతీష్, చేబ్రోలు గ్రామ జనసేన పార్టీ నాయకులు గంటా గోపి, పత్తిపాడు నియోజకవర్గ జనసేన నాయకులు మేకల కృష్ణ తదితరులు ఉన్నారు.

### ప్రజాదర్బార్ లో మండల ప్రజల సమస్యలపై

# వినతి పత్రం



**సీతానగర్ విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన జనవాణి (ప్రజాదర్బార్) ప్రజా శ్రేయస్సు కోసం ప్రజలకు మరింత చేరువగా అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకు సీతానగరం మండల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు తూర్పుగోదావరి జిల్లా సెక్రెటరీ పలివెల వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా పలివెల వీర బాబు విలేకరులకు తెలియజేస్తూ రాజానగరం నియోజకవర్గ మూడు మండల కేంద్రాల్లో పేద ప్రజలకు ఉచిత భోజన సదు పాయంగా ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేయుచున్న అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. అలాగే ఇటీవల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యం వలన ఎంతోమంది రైతులు అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందని దాంతో అన్నదా తలు కుదేలై పోయారని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులకు తగిన ఆర్థిక సహకారాన్ని అందించి ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నానని పలివెల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిద్ధే నాగరాజు,మండల యువజన సంఘం ప్రెసిడెంట్ తెలగరాపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ వేధింపులపై ఆగస్టు 5 కలక్టరేట్

# ధర్నా జయప్రదం చేయండి

### సిఐటియు పిలుపు

**కాకినాడ సిటీఎ విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీం వర్కర్లైన అంగన్వాడి, ఆశ, యానిమేటర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్మికులపై రాజకీయ వేధింపులు పెరిగిపోయాయని, తొలగింపులు అధికమయ్యాయని, ఉన్నపలంగా ఉద్యోగాల్ని తీసేస్తూ స్థానిక రాజకీయ నాయకులు తమ కార్యకర్తలను నియమించుకునే పనిని విరమించుకోవాలని కోరుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆగస్టు 5వ తారీఖున జరిగే ర్యాలీ, కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ పత్రికా ప్రకటన విడుదలచేసారు. రాయలసీమ ప్రాంతంలో తీవ్రమైన రాజకీయ వేధింపులు ఉన్నాయని, అనంతపురం జిల్లాలో 670 మంది మధ్యాహ్న భోజన పథక కార్మికులను తొలగించారని, ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం లో 300 మంది యానిమేటర్లను తొలగించారని, రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లను 2360 మందిని తొలగించగా నలుగురు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, కాకినాడ జిల్లాలో రౌతులపూడి, కోటనందురు, జగ్గంపేట, ఏలేశ్వరం, తుని, తొండంగి, యు కొత్తపల్లి, పిఠాపురం, కాజులూరు, కాకినాడ రూరల్ మండలాల్లో యానిమేటర్లను రాజకీయ కారణాలతో తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన వారందరినీ బేషరతుగా విధుల్లోకి తీసుకోవాలని, తక్షణం రాజకీయ వేధింపులు ఆపాలని, చిరుద్యోగులపై స్థానిక రాజకీయ నాయకుల పెత్తనం ఆపకపోతే పెద్దఎత్తున ఉద్యమించడానికి కార్మికవర్గం సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

# ఆశ,అంగన్వాడి కార్మికులకు కూడా వరద సహాయం అమౌంటు ఇవ్వాలి



**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** వరద ముంపు గురైనటువంటి గ్రామాల్లోని వరద బాధితులు అందరికీ ప్రభుత్వం ప్రకటించిన వరద సహాయం 3000 రూపాయలు ఇస్తున్నప్పటికీ ఆ గ్రామాల్లో ఉన్న ఆశ అంగన్వాడి కార్మికులకు ఇవ్వకుండా ఆపడం అనేది సరేంది కాదని వారికి కూడా వరద సహాయం డబ్బులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా కార్యదర్శి పల్లపు.వెంకట్ మాట్లాడుతూ గత 20 రోజులుగా వరదలకు గురైనటువంటి గ్రామాల్లోని అంగన్వాడీ కార్మికులు ఆశాలు వారి ఇబ్బందులు పడుతూనే అక్కడ ఉన్నటువంటి వరద బాధితులకి మెరుగైన సేవలు అందించారని కానీ వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా పరిగణించి కొన్నిచోట్ల సహాయం డబ్బులు ఇవ్వడం లేదని ఇది చాలా దుర్మార్గమని అన్నారు. వారు ప్రభుత్వ ఉద్యోగులు కాదని అతి తక్కువ వేతనాలు వస్తున్నటువంటి కార్మికులని వారికి పైనుండి ఎటువంటి సర్కులర్లు లేకపోయినప్పటికీ ఇక్కడ లోకల్ గా ఉన్నటువంటి అధికారులు వరద సహాయం డబ్బులు ఇవ్వకుండా ఆపడం అనేది భావ్యం కాదని అన్నారు. నాలుగు మండలాల్లోని కొన్నిచోట్ల ఇచ్చి కొన్నిచోట్ల ఆపుతున్నారని అన్ని చోట్ల కూడా వరద సహాయం అందించే గ్రామాల్లోని ఆశలు అంగన్వాడీలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణం దీని మీద ఐటిడిఏ పిఓ స్పందించాలని అన్నారు.

### 2019 నుంచి 2024 వరకు కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై

# శాఖల వారి విచారణ జరిపించాలి

### కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) వినతిపత్రం



**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** వైకాపా పాలనలో 2019 నుండి 2024 వరకు జరిగిన నగరపాలక సంస్థ నిధుల దుర్వినియోగంపై శాఖల వారీగా విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) వినతిపత్రం సమర్పించారు. గత ఐదేళ్ల అవినీతి వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సుమారుగా 600 కోట్ల రూపాయలు పైనే నగరపాలక సంస్థకు చెందిన ప్రజల సొమ్మును దోచుకున్నాడని వనమాడి చెప్పారు. శనివారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వనమాడి జిల్లా కలెక్టర్ షాన్మోహన్కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వనమాడి విలేకరులతో మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ టీడీపీ హయాంలో స్మార్ట్ సిటీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. స్మార్ట్ సిటీలో వేసిన రోడ్లకు ద్వారంపూడి తన అనుచరుల ద్వారా కార్పొరేషన్లో వేసిన పనులకు దొంగ బిల్లులు సృష్టించి వాటిని దోచేశాడన్నారు. కాకినాడ ప్రజల కష్టాన్ని దోచుకున్న ద్వారంపూడికి ప్రజలు తగురీతిలో బుద్ధి చెప్పారన్నారు. శాఖల వారీగా జరిగిన అవినీతిపై ప్రత్యేక అధికారి నియమించి విచారణ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. గతంలో తాను ద్వారంపూడి అవినీతిపై ఆరోపణలు చేశానని వాటిని ఆధారాలతో కలెక్టర్కు వినతి పత్రాన్ని ఇచ్చినట్లు వనమాడి చెప్పారు. ద్వారంపూడి అవినీతిపై విడతల వారీగా బయటకు తెలియజేస్తామని వనమాడి చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విధులకు డుమ్మా కొడుతున్న ప్రభుత్వ వైద్యుడు సందీప్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగ విధి నిర్వహణా బాధ్యతలు ఒక పక్క ... ఇంటిలో వృద్ధ మాతకు స్వయం వైద్య సేవలు అందించే నైతిక ధర్మం నిర్వహణ మరో పక్క ... ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అదనపు విధులు ఇంకొక పక్క ... వీటన్నిటికీ తోడు ఇంటి పట్టునే ఉంటూ ఉన్నత ఉద్యోగానికి చదువుకోవడం అదనపు కఠోర పరిశ్రమ ... ఇవన్నీ కూడా ఒకే ప్రభుత్వ ఉద్యోగిని చుట్టిముట్టిడితే పాపం ఏదో విషయంలో రాజీ పడకు తప్పదు. అది నారాయణుడైనా, వైద్య నారాయణుడైనా ఒకటే. ఆ వైద్య నారాయణుడు ఎవరో కాదు., కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు (డిడిఓ) సందీప్. ఈయన తన అన్ని విధులనూ ఒంటి చేత్తో చేస్తూ, భరిస్తూ కాసింత వెసులుబాటు కోసం ప్రభుత్వ వైద్యుడుగా తన ఆరు రోజుల విధి నిర్వహణలో మూడు రోజుల పని దినాలను త్యాగం చేస్తున్నారు. కేవలం సోమ, మంగళ, బుధవారం రోజుల్లోనే విధులకు హాజరై మిగతా మూడు రోజుల విధూలకూ డుమ్మా కొడతారు. ఈ విధులకు గండి కొట్టిన ఆ మూడు రోజుల్లోనూ ద్వితీయ వైద్యురాలు ఏలూరి సౌమ్యశ్రీ ఎలాగోలా ఈయన విధులను కూడా నిర్వర్తిస్తూ ఉన్నారు. ఆమె క్షేత్ర స్థాయిలో ఫేమిలీ ఫిజీషియన్, ఇతరత్రా ప్రత్యేక వైద్య శిబిరాల్లో వైద్య సేవలను అందిస్తూ కూడా సందీప్ ప్రతీ వారంలో గండీ కొడుతున్న ఆ మూడు రోజుల ఆస్పత్రి విధులనూ అదనంగా భరిస్తున్నారు. ఇక ఈయన మాత్రం ఆ మూడు రోజుల్లోనూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మండల పరిషత్తు అధికారుల సభలు, సమావేశాలు, జీతాల కోసం కోశాగారం పనుల మీద తిరుగుతూ ఉన్నట్టు మాత్రం చెప్పుకుంటూ ఉంటారు. తాను విధులకు గైర్హాజరు కావడం లేదని, తాను దగ్గరలోనే తునిలో నివాసం ఉంటున్నట్టు చెప్పుకుంటారు. నిజానికి ఈయన తునిలో నివాసం ఉండరు. అక్కడ ఆయనకు బంధువులు ఉన్నారు. అంతే ఈయన కూడా ఇక్కడ ఉన్నట్టే లెక్క. నిజానికి తాను విధి నిర్వహణా గ్రామం పెదమల్లాపురంనకు 143.7 కిలో మీటర్ల దూరంలోని విశాఖపట్నంలో కుటుంబంతో నివాసం ఉంటున్నారు. రానూ, పోనూ సుమారు 6 గంటల సమయం దూరం ప్రయాణం. ఇది దూరా భారం గనుక తన వారపు విధి నిర్వహణా దినాలను మూడు రోజులకు కుదించు కున్నారు. ఈ మూడు రోజుల్లోనూ విశాఖపట్నం స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో అదనపు ఉద్యోగం చేస్తారు. మిగిలిన సమయంలో ఇంటి పట్టునే ఉండి వృద్ధురాలైన అమ్మకు సేవలు చేసుకుంటూ వృత్తి పరమైన ఉన్నత ఉద్యాగానికి చదువు కుంటున్నారు. ఇక పెదమల్లాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వారానికి మూడు రోజుల విధి నిర్వహణ పోనూ మిగతా మూడు రోజుల గైర్హాజరీ హాజరు మాటకొస్తే సోమవారం విధులకు హాజరై హాయిగా దస్తఖతు చేసేస్తారు. ఆయన రాలేని పక్షంలో ఆస్పత్రికి ఉన్నత అధికారులు ఉన్నపళంగా ఊడిపడితే గనుక ఏదో ఒక అజ్ఞాత సందీప్ ఆపద్భాందవుడులా ఫోర్జరీ సంతకం పెడతాడు. ఇక సందీప్ ముందస్తు సంతకంతో తారీఖు వేయని ఓ శెలవు చీటి బ్రహ్మాస్త్రంలా ఆస్పత్రిలో ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. కాగా ఈయనపై పాత్రికేయుల పేరుతో రూ. 10,000 స్వాహా చేశారంటూ "విశ్వం వాయిస్" దినపత్రికలో జూలై 28 న ఓ వార్తా కథనం ప్రచురితమైన నేపథ్యంలో ఉన్నత ఉద్యోగ చదువులకు చివరి అవకాశం కాళడంతో కొద్ది రోజుల పాటు తాజాగా సెలవుపై వెళ్ళారు.

# కృష్ణ మాదిగ పడ్డ కష్టానికి దక్కిన ఫలితమే ఈ తీర్పు

### ఎన్డీయే కూటమి నేతలకు ధన్యవాదాలు.. వర్గీకరణపై సుప్రీం తీర్పుపై ఖండవిల్లి లక్ష్మి హర్షం వ్యక్తం



**దివాన్ చెరువు, విశ్వం వాయిస్ న్యూస్ :** గడిచిన 30సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ పడిన కష్టానికి తగిన ఫలితం దక్కిందని రాజానగరం టీడీపి ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి, హ్యూమన్ రైట్స్ స్టేట్ మహిళ అధ్యక్షురాలు ఖండవల్లి లక్ష్మి అన్నారు. వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ.. కృష్ణ మాదిగ పోరాటం మరువలేనిదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. 2021లో సుప్రీంకోర్టులో కన్నీళ్లు పెట్టుకుని చాలా వేదనతో మంద కృష్ణ మాదిగ చాలా వేదనతో బయటకు వచ్చారని ఆమె గుర్తుచేసుకున్నారు. ఇప్పుడుసుప్రీంకోర్టు తీర్పుకి ఆనంద భాష్పాలతో ఆనందం వ్యక్తంచేస్తూ కన్పించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుని అందరూ గౌరవించాలని ఆమె పేర్కొన్నారు. కానీ కొంతమంది తట్టుకోలేక ఏదేదో మాట్లాడుతున్నారని ఆమె పేర్కొంటూ, దయచేసి వారందరు కూడా తీర్పుని శిరసావహించి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఇది రాజకీయ నాయకులు ఇచ్చిన తీర్పు కాదని, కోర్టు ఇచ్చిన తీర్పని గ్రహించి, తీర్పుకి అందరూ కట్టుబడి ఉండాలని ఖండవిల్లి లక్ష్మి కోరారు. మంద కృష్ణ మాదిగ ఉద్యమ స్ఫూర్తి, దీనివెనుక ఎందరో అమర వీరుల త్యాగం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా, నిందలు పడినా సరే, ఎక్కడా వెనక్కి తగ్గకుండా అన్నీ తట్టుకుని, నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు ఏమిటో నిరూపించి, కృష్ణ మాదిగ అనుకున్నది సాధించారని ఆమె పేర్కొంటూ ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణకు మద్దతిచ్చిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### వల్లూరమ్మ అమ్మవారి జాతర మహోత్సవములో

# పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగల పూడి గ్రామంలో వెంచేసియున్న గ్రామదేవత వల్లూరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించి అమ్మవారికి చీర, సారె అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తాళ్ళ సరస్వతి ముత్యాలు సేవా సంస్థ

# నిత్యావసర సరుకులు కిట్లు పంపిణీ



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో పల్లిపాలెం నందు వరద బాధితులకు " తాళ్ల సరస్వతి ౦- ముత్యాలు సేవా సంస్థ " గోడి వారి సహకారంతో నిత్యవసర సరుకులు కిట్లును రిటైర్ ఐ ఆర్ ఎస్ తాళ్ల సత్యనారాయణ మూర్తి గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి చినబాబు, పాలకవర్గ సభ్యులు ఓలేటి పరమేశ్వరరావు, చింతా బాబ్జి, అడపా శ్రీను, నాతి శ్రీనివాసరావు, మొయిల గణపతి, బొంతు శ్రీను, జల్లి శ్రీనివాసరావు, కారడి లక్ష్మణరావు, బస్వాని వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### 106 వారం సాయిప్రియ

# సేవా సమితి అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హోల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 105 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11- 2 గంటల మధ్య మొత్తం 730 మందికి అన్నదానం చేసారు. పైన భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడకు చెందిన తోగర స్వామి, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

# న్యాయ సేవలతో పాటు వైద్య సేవలూ అందాలి

## కొండగౌరంపేట, తాళ్ళపాలెంలో వైద్య శిబిరాలు.... ఒక పక్క వైద్యం, మరోపక్క న్యాయ విజ్ఞానం




**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గ్రామీణ ప్రజలకు న్యాయ సేవాధికార సంస్థ నుంచి ఉచిత న్యాయ సలహా సేవలతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల సహాయంతో ఉచిత వైద్య ఆరోగ్య సేవలను కూడా అందించాలని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సంకల్పించిందని ప్రత్తిపాడు మండల న్యాయ సేవాధికార సంస్థ సభ్యుల బృందం వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత ధర్మాసనం ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇకపై గిరిజన గ్రామాలు అన్నింటిలోనూ ఉచిత న్యాయ సలహా సేవలతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల సహాయంతో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా ఆరోగ్య సేవలను కూడా అందిస్తామని బృందం వివరించింది. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సంరక్షణలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం మండపం పంచాయతీలో ప్రత్తిపాడు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ అవగాహన సదస్సులు, ఉచిత ప్రత్యేక వైద్య శిబిరాలను శనివారం ఉదయం కొండ గౌరంపేటలోని శ్రీ సీతా రామాలయంలోను, మధ్యాహ్నం తాళ్ళపాలెంలోని శ్రీ సీతా రామాలయంలోనూ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు మండల న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ (సీనియర్) అడ్వకేట్ బుగతా శివ, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ అడ్వకేట్ రాజాల చిట్టిబాబు, న్యాయవాదులు బి.మధుబాబు, ఆకాశపు మల్లేశ్వరరావు, రాయి శ్రీనివాసరావు, బత్తుల రవికుమార్, సుజన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పౌరులు అందరూ చట్టం, న్యాయం, హక్కులు, రక్షణ విషయాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ లక్ష్యంతోనే ప్రజలకు న్యాయ అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహిస్తూ ఉన్నామని తెలిపారు. ఆర్థిక లేమి కారణంగా న్యాయం కోరుతూ న్యాయస్థానాలను ఆశ్రయించలేని నిరుపేదలకు తమ మండల న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సేవలను పొందొచ్చని వివరించారు. దీనితో బాటుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత ధర్మాసనం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాల్లో ఉచిత వైద్య సేవలను పొంది ఆరోగ్య జీవనం కొనసాగించాలని న్యాయవాదుల బృందం సభికులను కోరింది. గ్రామ ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈ కాలంలో వచ్చే జ్వరాలకు ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలను చేయించుకొని ప్రమాదకరమైన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాల నుండి మనల్ని మనం రక్షించు కోవాలని తెలిపారు. అలాగే పిల్లలకు ఇవ్వాల్సిన వ్యాక్సిన్లు, పోలియో డ్రాప్స్ సమయానికి వేయించాలని సూచించారు. ప్రతీ గ్రామంలోనూ నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ మెడికల్ క్యాంపులు, 104 ఆరోగ్య శిబిరాలు, రోగాల తీవ్రత అధికంగా ఉన్నప్పుడు ప్రత్యేకంగా నిర్వహించే వైద్య శిబిరాలకు అదనంగా ఉన్నత ధర్మాసనం ఆదేశాల మేరకు ప్రస్తుత ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. తాము నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాల్లో వైద్యం పొందడం తోపాటు మిగతా రోజుల్లో కూడా వైద్యం పొందాలి అనుకునే వారు అందరూ నేరుగా శంఖవరంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికీ వచ్చి వైద్య సహాయాన్ని పొందవచ్చుని శ్రీరామ్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. వ్యాధుల తీవ్రత, ప్రభావం అధికంగా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందాలతో గ్రామాలకు వచ్చి ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తామని కూడా ఆయన వెల్లడించారు. ఇలా నిర్వహించే ప్రతి




వైద్య శిబిరంలోను రోగ బాధితులు, రోగాల నివేదికలను తయారు చేసి ఎప్పటి కప్పుడు ప్రభుత్వానికి నివేదిస్తూ ఉన్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ధర్మాసనం ఆదేశాల మేరకు ప్రస్తుతం గిరిజన గ్రామాల్లో ఈ రోజు నుంచి నిర్వహిస్తున్న, ఇకపై వరుసగా గిరిజన గ్రామాల్లో నిర్వహించబోయే ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా ప్రజలు విధిగా సద్వినియోగం చేసుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుకోవాలని కూడా వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజలు వ్యాధులపట్ల, వాటికి వాడే మందుల పట్ల జాగ్రత్తలు వహించి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని, గర్భిణీ స్త్రీలకు పరీక్షలను నిర్వహించి బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవలసిన ఆహారం కోసం, ప్రతీ నెలా వేసుకోవాల్సిన మందుల కోసం తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం కొనసాగిన ఈ రెండు ప్రత్యేక వైద్య శిబిరాల్లోనూ ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించి మందుల్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిహెచ్ఓ. మేరీమణి, పిహెచ్ఎన్. కొత్తల మేరీ, ఎఎన్ఎంలు ఉందుర్తి గ్లోరీ, గుల్లా సుగుణ, ఎం.ఎల్.హెచ్.పీలు, మండపం ఆశ కార్యకర్త నాగమణి, శంఖవరం ఆశ కార్యకర్తలు జక్కల సూర్యకాంతం, పైడిమల్ల విజయ, గనిల నూకరత్నం, జి.నాగలక్ష్మి, మండపం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముఖే వీరబాబు, గ్రామాల పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### కరప మండలంలో

## తల్లిపాల వారోత్సవాలు

**కరప, విశ్వంవాయిస్ న్యూస్ :**

కరప గ్రామ సచివాలయం 2 వేపకాయల పాలెం గ్రామ పరిధిలోగల అంగన్వాడి స్కూల్లో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం (ఎఫ్ డి పి )వద్ద ఆ గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలు మరియు తమ పిల్లలకు పాలిచ్చే తల్లులకు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకి మరియు తల్లికి ఆరోగ్యం ఎంత మంచిగా ఉంటుందో కరప పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏంజిలిల్ రెహనా%ꠡ%ఏ ఎన్ ఎం జి విజయ కుమారి కలిసి ఇక్కడకి వచ్చినటువంటి గర్భవతులకు పాలు ఇచ్చే తల్లిలకు ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో పూర్తిగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరప పేపకాయల పాలెం గ్రామ జనసేన నాయకులు గంగాధర్ మెడికల్ సిబ్బంది 104 మెడికల్ స్టాప్ డ్రైవర్ ఎం . త్రిమూర్తులు మరియు డి ఈ ఓ ఆర్ ఇందుమతి అంగన్వాడీ టీచర్లు బి .మనోజ ఏ .దేవి మరియు ఆశా వర్కర్స్ జి శ్రీదేవి జి ఉమామహేశ్వరి కే .సత్య ఏ వెంకటలక్ష్మి హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ అందరూ పాల్గొని గ్రామప్రజలకు పెద్దవాళ్లకు ఆరోగ్యం మంచిగా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సలహాలు సూచనలు ఇచ్చారు.

### ఏపి లో రాజకీయ

## అక్రమ తొలగింపులు ఆపాలి

### పౌరసంక్షేమ సంఘం

**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో 2లక్షల ప్రభు త్వ ఉద్యోగాలు 60వేల ఉపాధ్యాయ ఖాళీలుం డగా వీటి భర్తీపై ఎటు వంటి చర్యలు వహించ ని రాష్ట్ర ప్రభుత్వం వి ఓ ఎ ఆర్ పి మధ్యాహ్న భోజన కార్మికులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశా వర్కర్లు అంగన్ వాడీ స్థానిక ప్రభుత్వ రంగాల్లో పని చేసే కార్మికులను ఉద్దే శ్యపూర్వకంగా తొలగిం చడం కొత్తవారిని నియ మించుకోవడం చేసే పద్ధతులు చట్టబద్ధత లేని రాజకీయ అక్రమా లుగా ఉన్నాయని పౌర సంక్షేమ సంఘం పేర్కొం ది. రాజకీయ పదవుల తరహాలో నియామకా లు చేసుకోవాలనుకో వడం జుగుప్సాకరంగా వుందన్నారు. కార్మికుల సర్వీస్ కండిషన్లను విస్మరించి వారి జీవితా లతో చెలగాటం ఆడటం తగదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అక్రమ తొలగింపులు ఆపాలని.. యధావిధిగా నిర్వహణ లో భాగ స్వామ్యులను చేయా లని లేకుంటే ప్రజలు ప్రజాస్వామ్య వాదుల వ్యతిరేకత ఎదుర్కోవా ల్సి వుంటుందని పౌర సంఘం కన్వీనర్ సామా జిక వేత్త దూసర్ల పూడి రమణరాజు పేర్కొన్నారు.

### డ్వాక్రా గ్రూపుల నిర్వహణపై సభ్యులకు ప్రభుత్వం

## అవగాహన కల్పించాలి

### ఐద్వా డిమాండ్




**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవనము నందు డ్వాక్రా పై అవగాహన వర్క్ షాప్ ఐద్వా జిల్లా కార్యదర్శి కే వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. వర్క్ షాప్ లో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి మాట్లాడుతూ నేటికీ డ్వాక్రా గ్రూపుల నిర్వహణపై మెజారిటీ మహిళలకు అవగాహన లేకపోవడం వలన నష్టపోతున్నారన్నారు. ఏ ప్రభుత్వమైనా రాజకీయమీటింగ్స్‌కి ఉపయోగించుకోవడం తప్ప వారిలో చైతన్యాన్ని నింపే చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరమన్నారు. వారి దాచుకున్న పొదుపు సొమ్ము పై వారి హక్కు అనే విషయం కూడా తెలియకుండా ఉన్నారు అందుకే బ్యాంకు వారు వారి సొమ్ములోన్‌గా తీసుకోకుండా అడ్డు చెప్తున్నప్పటికీ మాట్లాడడం లేదన్నారు. గ్రూపులు ఏర్పాటు చేసింది మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ అవగాహన కల్పించుట కోసమని ప్రభుత్వాలు మర్చిపోయాయి అని గుర్తు చేశారు. వారికి అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని ఐద్వా డిమాండ్ చేసింది. వీటితోపాటు వడ్డీ లేని రుణాలు వడ్డీ రాయితీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఇవ్వ లేదని, అభయ హస్తం పథకాన్ని అటకెక్కించి మహిళలు దాచుకున్న సొమ్ము కి సమాధానం లేకపోవడం దారుణం అన్నారు. ఈ సమస్యలన్నీ పునరావతం కాకుండా కొత్త ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా గ్రూపుల పై సర్వే నిర్వహించి వచ్చిన సమస్యలపై రాష్ట్ర,జిల్లా అధికారులకు వినతి పత్రాల ద్వారా తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి భూలక్ష్మి, బి గంగాభవాని, కేమని, టి గంగ భవాని, ఐ దుర్గా, పి లావణ్య, జే వెంకటలక్ష్మి, కె ఈశ్వరి, సిహెచ్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం

## ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ






**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అల్కో సంస్థ సహకారంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం జిల్లా దివ్యాంగుల వయోవృద్ధుల సహకార సంస్థ సహాయ సంచాలకులు పాఠం శెట్టి నారాయణమూర్తి పర్యవేక్షణలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ శిబిరంలో దివ్యాంగులకు అవసరమైన బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్, సంఖక్రలు, శ్రవణ యంత్రాలు, కృత్రిమ కాళ్లు తదితర ఉపకరణాలు, ఆర్టీసీ బస్సు పాస్ లో మెడికల్ క్యాంపు నిర్వ హించారు. క్యాంపులో పాల్గొన్న దివ్యాంగులు అందరికీ భోజన సదుపాయం కల్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజవర్గంలోని సామాజిక సేవా దృక్పథంతో రాష్ట్రం లోని అన్ని రకాల దివ్యాంగులకు చేయూతనివ్వాలి అనే సంకల్పంతో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3000 రూపాయలను పెన్షన్ 6000 రూపాయలు చేయడమే కాకుండా మంచంపై ఉన్న వారికి 10,000 నూటికి నూరు శాతం వికలాంగత్వం ఉన్నవారికి 15000 కూడా అందించడం జరిగిందని ఈరోజు దివ్యాంగుల ఉపకరణాల నిమిత్తం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో శిబి రం ఏర్పాటు చేసి వారికి కావలసిన ఉపకరణాలు బ్యాటరీ ట్రైసైకిళ్లు ట్రై సైకిల్లు, శ్రవణ యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి దివ్యాంగులకు ఉపయోగపడే ఉపకరణాలు అందించేందుకు ఈ కార్యక్రమం తీసు కున్నామని వీరందరికీ తగిన పరీక్షలు చేసి వారికి కావలసిన ఉపకారణములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తొందరలోనే వారికి అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, అత్తులురి నాగబాబు, జడ్పిటిసి వమ్మి బిందు మాధవి, ఎస్సీ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర ఉమా మనోవికాస కేంద్రం డైరెక్టర్ పెద్దిరెడ్డి, జీను మణి బాబు, జగ్గంపేట ఎండిఓ వసంత్ కుమార్, కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

### సీతానగరం ఎంపీడీవో కార్యాలయంలో

## జనవాణి ప్రజాదర్బార్ కార్యక్రమం

### వెల్లువెత్తిన జన ప్రవాహం



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ఎంపీడీవో ఆఫీస్ లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడుగులు వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి వినూత్నంగా ఆలోచన చేసి జనవాణి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని రూపొందించారు. సీతానగరం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటల నుంచి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సీతానగరం మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరిం చారు. వారి సమస్యలను అత్యంత సావధానంగా సహనంతో విని వాటి పరిష్కారానికి అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడారు. ముఖ్యంగా ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, వీధి లైట్లు వంటి సమస్యలతో ప్రజలు వినతి పత్రాలు అందించారు. వీటితోపాటు పంటలు దెబ్బతిన్న రైతులు, రోడ్లు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే బలరామకృష్ణకు అందించారు. ప్రతి సమస్యను ఎంతో శ్రద్ధతో పరిశీలించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను అప్పటికప్పుడే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజల నుంచి అర్జీల రూపంలో స్వీకరిస్తున్న సమస్యలను సకా లంలో పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. ప్రజా దర్బార్‌కు వచ్చే అర్జీలలో న్యాయబద్ధంగా, చట్ట బద్ధంగా, ధర్మబద్ధంగా ఉన్న ప్రతి అర్జీని తమ బృందం పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తా మన్నారు. ప్రజలందరికీ సుపరిపాలన అందిం చడమే లక్ష్యంగా ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చేపట్టామని స్పష్టం చేశారు. రాజానగరం నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శంగా రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన కర్తవ్యంగా పేర్కొన్నారు. ఈ మహా యజ్ఞానికి అధికారులంతా సహకరించాలని ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజానగరం నియోజకవర్గాన్ని ప్రశాంతమైన అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## 11న దేశభక్తి గీతాలాపన

### ఎస్.పి.ఎస్.మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అమీర్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 23 సంవత్సరాల సంగీత శిక్షణ అనుభవం ఉన్న తమ ఎస్.పి.ఎస్.మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 11 న దేశభక్తి గీతాలాపన నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఎస్.పి.ఎస్.అమీర్ తెలిపారు. దీనికి సంబంధించి 9,10తేదీల్లో గాయనీ గాయకులను ఆడిషన్స్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన వారిని 11 న జరిగే సంగీతం విభావరి లోపాడించి, ప్రోత్సహించడంతోపాటు యూట్యూబ్ చానల్ లైవ్ కాంటాక్ట్ లో పొందే అవకాశాన్ని ఇచ్చి మంచి గాయనీ గాయకులుగా తర్ఫీదు ఇస్తామని అమీర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత పది సంవత్సరాలుగా దానవాయిపేట కర్ణాటక బ్యాంకు వద్ద వర్థిల్లుతున్న తమ సంస్థ దశమ వార్షికోత్సవం, నూతన బ్రాంచి ప్రారంభోత్సవం సందర్భంగా అందరినీ ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డైరెక్టర్ అమీర్ వివరించారు. అలాగేతమ మ్యూజిక్ అకాడమీలో గాత్రం, ఫ్లూట్, వయొలిన్, కీబోర్డు, గిటార్, తబల, రిథమ్ ప్యాడ్స్, జాజ్ డ్రమ్స్ వాద్యాలను క్లాసికల్, వెస్ట్రన్ పద్ధతుల్లో నేర్పిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగినవారు 94414 48920 నెంబరు లో సంప్రదించవచ్చని అమీర్ తెలిపారు.

## 3వ వార్డులో తల్లిపాల వారోత్సవాలు



**రాజమహేంద్రవరం ,విశ్వం వాయిస్ న్యూస్ :** బిడ్డలకు తల్లిపాలు అమృతం అని రాజేంద్రనగర్ 7వ సచివాలయం మహిళ సంరక్షణ కార్యదర్శి ఎమ్ ప్రియదర్శిని అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక 3వ వార్డు రాజేంద్రనగర్ మెర్జ్ అంగన్వాడీ సెంటర్ నుండి తల్లిపాల విశిష్టతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ సంరక్షణ కార్యదర్శి ప్రియదర్శిని మాట్లాడుతూ తల్లిపాల లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, బిడ్డకు త్వరగా జీర్ణమవుతాయని, తల్లిపాల లో కొలెస్ట్రామ్ అనే పదార్థం ఉండడం వలన బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని, తల్లిపాలు మెదడు ఎదుగుదలకు సహాయ పడటం వలన జ్ఞాపకశక్తి, తెలివితేటలు ఎక్కువగా ఉంటాయని, తల్లిపాల వలన తల్లికి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని కనుక తల్లులు బిడ్డలకు తల్లి పాలను అందించాలని అన్నారు. అలాగే తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ లు రావని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ జహారా, అంగన్వాడీ టీచర్లు బీవీవీ సత్యనారాయణమ్మ, ఏ లక్ష్మీ, ఆశా వర్కర్ రమాదేవి, అంగన్వాడీ హెల్పర్స్ భవానీ, రత్నం, ఆరు నెలలు నిండిన తల్లులు తదితరులు పాల్గొన్నారు.

### కోరమండల్, జెమిని తదితర పరిశ్రమల పై

## కాలుష్య నియంత్రణ చేపట్టాలి

### నియోజక సమస్యలపై సీఎం చంద్రబాబుకు 'పిల్లి' దంపతులు వినతి



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కోరమండల్, జెమిని, అదానివిల్మర్ తదితర పరిశ్రమల వలన చుట్టూ ప్రక్కల గ్రామాలలో నివాసం వుంటున్న ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అనారోగ్య సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వివరించామని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి దంపతులు తెలిపారు. శనివారం మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం 'పిల్లి' దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి వారితో భేటి అయ్యి నియోజక వర్గ సమస్యలపై వినతి పత్రం అందజేసి సమస్యలను వివరించారు. గత 12ఏళ్ల నుండి నియోజక వర్గంలోని రమణయ్య పేట, వాకలపూడి, వలసపాకల, చీడిగ, ఇంద్రపాలెం, తూరంగి, గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుపకుండా ఉండడం వలన ఆయా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నాయని, కాకినాడ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 42, 48 డివిజన్ లు విలీనం అయినా వాటికి ఎన్నికలు లేకపోవడం వలన ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతూనే ఉన్నాయని దీనిపై తగు నిర్ణయం తీసుకుని ఎన్నికలు జరిపించాలని కోరామన్నారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత మంత్రులను, అధికారులను ఈ సమస్యలపై పర్యవేక్షించమని ఆదేశాలు జారీ చేశారన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## కుంభవృష్టిలో ఊరికి ఊరే గల్లంతు

లేదు.. ఒక్క ఇల్లు తప్ప.. ఇదీ హిమాచల్ ప్రదేశ్ లో బుధవారం అర్ధరాత్రి సంభవించిన మెరుపు వరదల తాలూకు బీభత్సం.. ఒక్క రోజులోనే 20 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిస్తే.. అందులోనూ హిమాచల్ వంటి కొండ ప్రాంతాలు అధికంగా ఉండే రాష్ట్రంలో జరిగితే..? ఏమవుతుందో తెలియజెప్పే ఉదంతం ఇది. ప్రఖ్యాత హిల్ స్టేషన్లయిన హిమాచల్ లోని శిమ్లా, కులుతో పాటు మండి, రాంపూర్ ప్రాంతాల్లో బుధవారం అర్ధరాత్రి గంటల వ్యవధిలో వరద ముంచెత్తింది. 14 మంది కుటుంబ సభ్యులను కోల్పోయి సమేజ్ ఖడ్ కే చెందిన బఖ్షి రామ్ 14 మంది కుటుంబ సభ్యులు వరదలో కొట్టుకుపోయారు. ఆమె రాంపూర్‌లో ఉండడంతో ప్రాణాలు దక్కాయని తెలిపింది. కొట్టుకుపోయిన తనవారి కోసం ఆమె మూడు రోజులుగా వెదుకులాడుతోంది. కాగా, హిమాచల్ లోని మూడు జిల్లాలకు వాతావరణ శాఖ అతి భారీ వర్షాల హెచ్చరిక రెడ్ అలర్ట్ జారీ చేసింది. పలు ప్రాంతాల్లో 50 మంది వరకు గల్లంతయ్యారు. 8 మంది చనిపోయారు. 60పైగా ఇళ్లు కొట్టుకుపోయాయి. సమేజ్ ఖడ్ కు వెళ్లేందుకు రోడ్లే లేవు. హిమాచల్ తో పాటు ఉత్తరాఖండ్ లోనూ వర్షం బీభత్సం రేపింది. ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కేదార్ నాథ్ వెళ్లే మార్గంలో వేలాది యాత్రికులు చిక్కుకున్నారు. చినూక్, ఎం17 హెలికాప్టర్ల ద్వారా వీరిని రక్షిస్తున్నారు.

## అమెరికా అధ్యక్ష రేసులో మనమ్మాయ్

అభ్యర్థిగా తాజాగా ఖరారు అయ్యారు. తాజా పరిణామంతో నవంబరు ఏడున జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తో ఆమె పోటీ పడనున్నారు. ఇప్పటివరకు ఆమె రేసులో ఉన్నప్పటికీ.. పార్టీ అధికారికంగా ఖరారు చేయలేదు. తాజాగా ఆ పని కూడా పూర్తైంది. తాజాగా పార్టీ అభ్యర్థిత్వం కోసం కావాల్సిన ప్రతినిధుల ఓట్లను వర్చ్ వల్ రోల్ కాల్ లో ఆమె సాధించినట్లుగా పార్టీ డెమోక్రటిక్ నేషనల్ కమిటీ ఛైర్మన్ జేమ్ హరిసన్ తాజాగా ప్రకటించారు. దీంతో ఆమె పేరును అధ్యక్ష నామినీగా ప్రకటించటం లాంఛనమని చెప్పాలి. డెలిగేట్ల ఓటింగ్ ప్రక్రియ సోమవారం వరకు కొనసాగుతుందని చెబుతున్నారు. ఇప్పటికే మెజార్టీ ఓట్లను కమలా సొంతం చేసుకున్నారు. భారత మూలాలు ఉన్న కమలా హారిస్ పేరు అనూహ్యంగా తెర మదకు రావటం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న జోబైడెన్ అధ్యక్ష రేసు నుంచి తప్పుకొని.. కమలాకు తన పూర్తి మద్దతు ప్రకటించటం.. దీనికి డెమోక్రాట్ ముఖ్యులు వంత పాడటంతో ఆమె అధ్యక్ష అభ్యర్థిగా రేసులోకి వచ్చారు. తాజాగా కీలక మైలురాయిని అధిగమించారు. ఈ నెలాఖరులో కమలా హారిస్ కోసం ర్యాలీ చేపడతామని.. తమ బలాన్ని ప్రదర్శిస్తామని హరిసన్ చెబుతున్నారు. పార్టీ అభ్యర్థిని ఎంపిక చేసేందుకు వీలుగా డెమోక్రాట్ల ప్రతినిధులు ఈ మెయిల్ ద్వారా ఓటింగ్ వేశారు. గురువారం ప్రారంభమైన ఈ ఓటింగ్ సోమవారం సాయంత్రంతో ముగుస్తుంది.

## హామీల అమలుల్లో బాబు

వ్యవధిలో ప్రారంభిస్తారు అని అంటున్నారు. అలాగే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం అన్న సూపర్ సిక్స్ హామీని బాబు ఆగస్టు పదిహేనవ తేదీ నుంచి అమలు చేయబోతున్నారు. ఈ హామీ వల్ల ఆర్టీసీకి ఖజానా నుంచి నెలకు 250 కోట్ల భారం పడుతుందని అంటున్నారు. అయినా సరే మహిళలకు ఈ పథకం అందించాలని బాబు పట్టుదలగా ఉన్నారు. ఈ హామీని కనుక తీరిస్తే మహిళాలోకం టీడీపీ కూటమి పట్ల పూర్తి ఆదరణ చూపిస్తుందని అంటున్నారు. ఇక మూడవ పథకం చూస్తే తల్లికి వందనం. విద్యా సంవత్సరం ప్రారంభం అయి రెండు నెలలు గడిచిపోయాయి. ఈ పథకాన్ని అమలు చేయాలని తల్లులు చూస్తున్నారు. దాంతో ఈ పథకానికి కూడా ఆగస్టు పదిహేను నుంచి శ్రీకారం చుట్టాలని బాబు ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఈ పథకం ద్వారా ఒక తల్లికి ఎంత మందికి బిడ్డలు ఉంటే అంతమందికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇవ్వాలని చూస్తున్నారు. ఈ పథకం విధి విధానాలు కూడా ప్రభుత్వం కసరత్తు చేసింది అని అంటున్నారు. ఈ పథకం కనుక అమలు చేస్తే టీడీపీ కూటమికి ఎనలేని పేరు వస్తుందని విపక్ష వైసీపీ సైతం ఏమీ అనలేని పరిస్థితి ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఈ పథకం ద్వారా ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు ఆర్థిక సాయం అందుతుందా లేదా చూడాలి. ఏది ఏమైనా ఏపీకి ఈ ఆగస్టు 15 అతి పెద్ద సంక్షేమ పండుగ కానుంది. ఎపుడూ అభివృద్ధి కారకుడిగానే బాబుని చూస్తారు. కానీ ఆయన అసలైన సంక్షేమ సారధిగా మారి అమలు చేయబోతున్న ఈ మూడు కీలక హామీలతో ఏపీలో రాజకీయం పూర్తిగా మారుతుందని అంటున్నారు.

బాబుని మెచ్చుకుంటున్న కాంగ్రెస్ !

ఏపీలో వైసీపీ మాత్రమే టీడీపీ కూటమిని వ్యతిరేకిస్తోంది. మిగిలిన అన్ని రాజకీయ పక్షాలు కూడా కూటమికి నిర్మాణాత్మకమైన సహకారాన్ని అందిస్తున్నాయి. నాలుగవ సారి సీఎం అయిన చంద్రబాబు చేసుకున్న అదృష్టం ఇది అని అనుకోవచ్చు. దానితో పాటు వైసీపీ పాలనను చూసిన తరువాత బాబు బెటర్ అన్న భావన కూడా కావచ్చు. ఏ మాట ఆ మాట చెప్పుకోవాలీ అంటే సగటు ప్రజానీకంలోనూ గతంలో బాబు పట్ల ఎంతో కొంత వ్యతిరేకత ఉండేది. కానీ అయిదేళ్ల వైసీపీ పాలన చూసిన తరువాత వారికి బాబులో ఉత్తమ పాలకుడు కనిపిస్తున్నారు అని అంటున్నారు. ఆ తేడాను కళ్ళకు కట్టినట్లుగా చూపించిన జగన్ కి నిజంగా బాబు థాంక్స్ చెప్పుకోవాల్సింది అని అంటున్నారు. ఇక వామపక్షాలు కూడా టీడీపీ కూటమి పాలన సవ్యంగా సాగాలనే కోరుకుంటున్నారు. ఉభయ వామ పక్షాలకు చెందిన రాష్ట్ర అధినేతలు బాబుని కలసి వచ్చారు. ఆయన పాలనలో బాగున్నవి చెప్పి మరీ సమస్యల మీద వినతి పత్రాలు ఇచ్చారు. ఇక లేటెస్ట్ గా కాంగ్రెస్ సీనియర్ నేత సీడబ్ల్యూసీ మెంబర్ కూడా అయిన ఎన్ రఘువీరారెడ్డి సైతం బాబు పాలనను మెచ్చుకున్నారు. ఇది నిజంగా గొప్ప విషయమే అని అంటున్నారు. రఘువీరా సీఎం చంద్రబాబు మడకశిర పర్యటన మీద సంచలన వ్యాఖ్యలే చేశారు. చంద్రబాబు సీఎం హోదాలో పాల్గొన్న ప్రభుత్వ కార్యక్రమాన్ని సైతం ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా నిర్వహించారు అని రఘువీరా మెచ్చుకున్నారు అంటే బాబుకు అది మెచ్చుతునకే అని భావించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి బలవంతంగా జనాలను సమీకరించలేదని ఆయన చెప్పారు. స్వచ్ఛందంగా వచ్చిన జనాలతోనే బాబు నేరుగా మాట్లాడటం గొప్ప విషయం అని రఘువీరా అన్నారు. ఇక గడచిన పదేళ్లుగా మడకశిర ప్రజలు అనేక సమస్యల్తో సతమతమవుతున్నారని వాటిని పరిష్కరించేలా ఆ దేవుడు బాబుకు మంచి అవకాశం కల్పించాలని కోరుకుంటున్నట్లుగా రఘువీరా చెప్పారు. మొత్తానికి చూస్తే బాబు కాంగ్రెస్ తీవ్రంగా విభేదించే ఎన్డీయే కూటమిలో ఉన్నారు. జాతీయ స్థాయిలో బీజేపీకి కాంగ్రెస్ కి పడదు. అయినా సరే బాబు పట్ల కాంగ్రెస్ జాతీయ నాయకత్వం నుంచి రాష్ట్ర నాయకత్వం వరకూ ఎవరూ కూడా ఏమీ అనని వాతావరణం ఉంది. ఏపీ కాంగ్రెస్ నాయకులు అయితే బాబు పట్ల సాఫ్ట్ కార్నర్ తోనే ఉంటున్నారు అని అంటారు. ఏపీసీసీ చీఫ్ షర్మిల సైతం వైసీపీనే విమర్శిస్తూ వస్తున్నారు. ఆమె సంగతి పక్కన పెడితే రఘువీరా కాంగ్రెస్ లో కీలకంగా ఉన్నారు. ఆయన బాబు పాలన బాగుందని మెచ్చుకోవడం అంటే ఒక విధంగా కాంగ్రెస్ ని సైతం మెప్పించిన బాబుకు ఏపీలోనే కాదు జాతీయ స్థాయిలోనూ ఎదురు లేదని అంటున్నారు. వైసీపీ ఇండియా కూటమిలో చేరుతుందని ఈ మధ్యన జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్న రఘువీరా ఈ రకమైన స్టేట్మెంట్ ఇవ్వడం అంటే కాంగ్రెస్ ఏపీ విషయంలో ఆప్షన్లు అలా ఉంచుకుందా అన్న చర్చ అయితే సాగుతోంది.

సచివాలయాలు వాలంటీర్లు సంచలన నిర్ణయం దిశగా ప్రభుత్వం ?

ఏపీలో వాలంటీర్ల వ్యవస్థ అన్నది ముగిసిపోయిన కథగానే చూడాలని అంటున్నారు. ఎందుకంటే టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత గత రెండు నెలలూ సామాజిక పెన్షన్లను సచివాలయం సిబ్బంది చేతనే ఇప్పించింది. అది కూడా ఒకటో తేదీన దాదాపుగా శత శాతం దగ్గరగానే పంపిణీ జరిగిపోయింది. ఇటు పెన్షనర్లకు ఇబ్బంది లేదు, అటు ప్రభుత్వానికి కూడా ఏ సమస్యలూ రావడం లేదు. మరి ఈ మధ్యన ఎవరైనా వాలంటీర్లను గుర్తు తెచ్చుకుంటున్నారా అంటే లేనే లేదు అని చెప్పాలి. వాలంటీర్లకు చివరి సారిగా జూన్ లో గౌరవ వేతనంగా అయిదు వేలు పడిందని అంటున్నారు. జూలై, ఆగస్ట్ రెండు నెలలూ వారికి వేతనాలు పడలేదు. దాంతో పాటు వారిని విధులలోకి పిలవడం లేదు. రెండున్నరల లక్షల మంది వాలంటీర్లు ఉంటే అందులో గత ఎన్నికల వేళ వైసీపీ నేతల ఒత్తిడికి తలొగ్గి లక్ష మంది దాకా వాలంటీర్లు రాజీనామా చేశారు. ఇక మిగిలింది లక్షన్నర మంది. వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని ఎన్నికల వేళ టీడీపీ కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఏకంగా పది వేల గౌరవ వేతనం కూడా ఇస్తామని ప్రకటించారు. దాంతో వాలంటీర్లు అంతా వైసీపీకి వెన్నుపోటు చాలా చోట్ల పొడిచి కూటమికి అనుకూలంగా పనిచేశారు అని ప్రచారం సాగింది. తీరా కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఖజానా ఖాళీ అయిందని అంటోంది. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతలు వేరుగా ఉన్నాయి. ఏ మాత్రం ఆదాయం ఉన్నా దానిని అభివృద్ధికి లేదా విలువైన సంక్షేమ కార్యక్రమాలకు మాత్రమే ఖర్చు చేయాలని చూస్తోంది. అలాంటిది ఏటా వేల కోట్లు ఖర్చు అయ్యే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించడం అవసరమా అన్న చర్చ అయితే సాగుతోంది. పైగా వాలంటీర్లు అంతా వైసీపీ హయాంలో నియామకం జరిగిన వారు. ఒకవేళ ఇదే వ్యవస్థను మరో రూపంలో కంటిన్యూ చేయాలని అనుకున్నా అది ఇపుడు చేయరు. కాస్తా ఆర్థిక వ్యవస్థ కుదురు పడ్డాక చేస్తారు. అపుడు కొత్తగా నియామకాలు చేపడతారు అని అంటున్నారు. అలా చూస్తే కనుక ఇపుడు ఈ రూపంలో ఉన్న వాలంటీర్ల వ్యవస్థకు దాదాపుగా మంగళం పాడినట్లే అని అంటున్నారు. మరో వైపు చూస్తే వాలంటీర్లను విధులలోకి తీసుకోవాలని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. వారికి ఎన్నికల్లో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి ఇపుడు దానిని వమ్ము చేయడం తగదని ఆయన ఫైర్ అయ్యారు. ఇలా వైసీపీ నేతలు మద్దతు గా మాట్లాడితే వాలంటీర్లకే అది మరింత ఇబ్బంది అని అంటున్నారు. మరో వైపు సచివాలయ ఉద్యోగులు ఉన్నారు. వారు ప్రతీ వార్డు పరిధిలో పది మంది దాకా ఉన్నారు. ఇందులో ఇద్దరు ముగ్గురుకి తప్ప మిగిలిన వారికి పెద్దగా లేదు అన్న ఆరోపణలు ఉన్నాయి. పైగా వారిలో నూటికి ఎనభై శాతం మందిని పర్మనెంట్ చేశారు. దాంతో వారిని ఎక్కడో ఒక చోట సర్దుబాటు చేయాలి. అంతే కాదు సచివాలయ భవనాలు అన్నీ అద్దె భవనాలలో నడుస్తున్నాయి. దానికి అయ్యే ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీని విషయంలో కూడా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. సచివాలయ ఉద్యోగులను వారి టాలెంట్ ని బట్టి ప్రభుత్వ శాఖలలో ఖాళీలు బట్టి వివిధ విభాగాల్లో సర్దుబాటు చేస్తారని అంటున్నారు.

## ఎరకు చిక్కినట్లే

నేపథ్యంలో తాజాగా రెండు రోజుల వ్యవధిలో రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరు ప్రైవేటు ఉద్యోగుల నుంచి రూ.3.81 కోట్లను సైబర్ నేరస్థులు దోచుకున్నారని తెలుస్తోంది!

వివరాల్లోకి వెళ్తే... సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ఏపీఆర్ లగ్జూరియాకి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగికి ఫేస్ బుక్ లో సుమారు నెలన్నర రోజుల క్రితం స్టాక్ మార్కెట్ పేరిట ఉన్న ఓ ప్రకటన కని దర్శనమిచ్చింది. దీంతో... ఆ ప్రకటనపై ఈ ఉద్యోగి క్లిక్ చేశాడు. దీంతో... అతడు ఓ వాట్సప్ గ్రూప్ లో సభ్యుడిగా మారిపోయాడు. అక్కడ నుంచి అసలు కథ మొదలైంది. ఈ సమయంలో ఆ గ్రూప్ లో వస్తోన్న ప్రకటనలకు ఆకర్షితుడై పెట్టుబడులు పెట్టడం మొదలుపెట్టాడు. ఇక ఆ గ్రూప్ లో పొందుపరచిన పోర్టల్ లో వివరాలు చెక్ చేసుకుంటే.. భారీ లాభాలు వచ్చినట్లు అందులో చూపించారు. ఈ క్రమంలో సదరు ఉద్యోగి 22 దఫాలుగా సుమారు రూ.2.4 కోట్లు పెట్టుబడిగా పెట్టాడు. భారీ లాభాల ఆశలో ఉన్నాడు! ఈ సమయంలో.. తనకు వచ్చిన లాభాలు, పెట్టిన పెట్టుబడి తిరిగి ఇవ్వాలంటూ ఆ గ్రూప్ లో కోరాడు. అతను కూడా సరిగ్గా పైన చెప్పుకున్న వ్యక్తి తరహాలోనే వాట్సప్ గ్రూప్ లో చేరాడు. ఈ క్రమంలో సుమారు నెల రోజుల వ్యవధిలో రూ.66.75 లక్షల పెట్టుబడి పెట్టాడు. లాభాలు, పెట్టుబడి అడిగితే నో రెస్పాన్స్! దీంతో... ఇతడు కూడా మోసపోయినట్లు గ్రహించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ప్రస్తుతం ఈ రెండు కేసులపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు!

## ఎంవీవీ ఫ్యామిలీ కిడ్నాప్ కేసు!?

పునర్విచారణ చేయాలని డిమాండ్ చేసినట్లు చెబుతారు. అయితే తాజాగా కూటమి ప్రభుత్వం ఈ కేసు మిస్టరీపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. అవును... విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబ సభ్యుల కిడ్నాప్ కేసు వ్యవహారం పై కూటమి ప్రభుత్వం దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ కేసును రీ-ఓపెన్ చేసేందుకు కోర్టు పర్మిషన్ కోసం ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. ప్రధానంగా ఈ కిడ్నాప్ కేసులో అరెస్టై జైల్లో ఉన్న రౌడీ షీటర్ హేమంత్ తో ఓ పోలీస్ అధికారి ఇటీవల జైల్లో సుమారు గంటన్నర మాట్లాడారని అంటున్నారు. దీంతో... ఈ విషయం ఇప్పుడు మరింత చర్చనీయాంశం అయ్యింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఎంవీవీతో పాటు ఆయనకు సన్నిహితుడైన స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వెంకటేశ్వరరావుకు రౌడీషీటర్ హేమంత్ కు ఉన్న సంబంధాలపైనా పోలీసు ఉనంతాధికారులు.. విశాఖ జైల్లో ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో... హేమంత్ కీలక విషయాలు వెల్లడించినట్లు చెబుతున్నారు. దీంతో... ఎంవీవీ సత్యనారాయణకు అనేక భూదందాలు, ఆర్థిక నేరాలతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలకు బలం చేకూరుతోందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో... తన కుటుంబ సభ్యుల కిడ్నాప్ చేసిన కేసులో అరెస్టైన హేమంత్ కు ఎంవీవీ బంధువైన బెంగళూరుకు చెందిన వ్యక్తి అత్యంత విలువైన బహుమతులు ఇచ్చారనే ఆరోపణలు వస్తున్న వేళ.. దానిపైనా విచారణ డిమాండ్స్ తెరపైకి వస్తున్నాయి.

## కలసి కుమ్మేస్తున్నారే ?

ఉన్నా కూడా మిత్రులను కూడగట్టడమే గొప్పతనం. కేంద్రంలో ఎన్డీయే కూటమికి నాయకత్వం వహిస్తున్న బీజేపీకి గత రెండు టెర్ములలోనూ పూర్తి మెజారిటీ వచ్చినా ఎక్కడా మిత్రులను పోనీయలేదు ఫలితంగా మూడవసారి మెజారిటీ రాకపోయినా ఎన్డీయే మిత్రులతో కలసి గట్టిగా నిలబడగలిగింది. %ూశ్రీంశీ =ముం% - మూడు హామీల అమలుకు బాబు సిద్ధం వైసీపీకి చుక్కలేనా ? ఇక వాజ్ పేయి అయితే 1999 నుంచి 2004 మధ్యలో ఏకంగా పాతిక పై చిలుకు రాజకీయ పార్టీలతో కూటమి కట్టి సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపారు. అది వాజ్ పేయి బలహీనత అని ఎవరూ అనలేదు. ఆయనకు అపారమైన బలంగానే చూశారు. రెండు పార్టీలనే కలిపి ఉంచలేని కూటమిలో ఏకంగా పాతిక పార్టీలతో రాజకీయంగా ముందుకు సాగడం అంటే అది వాజ్ పేయి లాంటి రాజకీయ విజ్ఞుడికే సాధ్యపడింది అని కూడా అంతా అనుకున్నారు. చంద్రబాబుని కూడా అందరూ అనే మాట ఒకటే. ఆయన ప్రతీ ఎన్నికకూ ఒక పార్టీని మారుస్తారు అని. అందులో తప్పు అయితే లేదు పైగా అలా మార్చి అన్ని పార్టీలతో సఖ్యతగా ఉండడం అంటే దానిని రాజకీయ చాణక్యంగా చూడాల్సి ఉంటుంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు. 2004లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్నపుడు వామపక్షాలను బీఆర్ఎస్ లను కలుపుకుని మరీ ఆనాటి ఉమ్మడి ఏపీ సీఎం గా బలంగా ఉన్న బాబు మీద రాజకీయ సమరం సాగించారు. అలా బాబుని అధికారం నుంచి గద్దె దించారు కూడా. అందువల్ల పొత్తులూ ఎత్తులూ అన్నవే రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషిస్తాయి. మరి జగన్ రాజకీయం ఏమో తెలియదు కానీ ఎపుడూ ఏపీలోని రాజకీయ పార్టీలు ఆయనకు ప్రత్యర్థులు గానే వ్యవహరిస్తున్నాయి. సీపీఐ అయితే ఈ నెల 4న వైసీపీ భూ కబ్జాల మీద మదనపల్లెలో అతి పెద్ద సదస్సుని నిర్వహిస్తోంది. ఈ సదస్సులో వైసీపీ భూ కబ్జాల మీదనే సీపీఐ గట్టిగా విరుచుకుపడనుంది. అంతే కాదు రానున్న రోజుల్లో ఏపీలో భూ కబ్జాల మీద సీపీఐ నిరసనలు కూడా చేయనుంది. ఇదంతా వైసీపీ మీద పోరాటంగానే చూడాల్సి ఉంటుంది. నిజానికి అధికార కూటమికి వ్యతిరేకంగా కామ్రేడ్స్ ఉండాలి. ఏపీలో ఎన్డీయే కూటమి ఉంది. అంటే బీజేపీ ఉంది. %ూశ్రీంశీ =ముం% - చోళులు ఉన్నారు 'రాములు' ఏరీ ఎక్కడ? తమిళ మంత్రి అతి వ్యాఖ్యలు బీజేపీతో పడని వామపక్షాలు సహజంగానే జగన్ కి దగ్గర కావాలి. జగన్ సైతం వ్యూహాత్మకంగా వారి మద్దతు తీసుకోవాలి. కానీ అలా జరగడం లేదు. వామపక్షాలు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుని కలసి ప్రజా సమస్యల మీద చర్చిస్తున్నారు. గత ప్రభుత్వం భూ కబ్జాల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది వైసీపీకి ఇబ్బంది కలిగించే అంశంగానే చూస్తున్నారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే ఎర్రన్నలు వైసీపీ మీదనే తమ పోరాటాన్ని ప్రస్తుతం సాగించేలా ఉన్నారు. ఇది అధికార కూటమికి ఎంతో మేలు చేసేలా ఉంది. అధికారంలో ఉన్న పార్టీ విపక్షం మీద కేసులు పెడితే కక్ష సాధింపు చర్యలు అని వైసీపీ దానిని చిత్రీకరించే ప్రమాదం ఉంది. అలా కాకుండా ప్రతిపక్షంలో ఉన్న మరో పార్టీయే గత ప్రభుత్వం మీద చర్యలకు డిమాండ్ చేసినపుడు జనంలోనూ అది చర్చగా వెళ్తుంది. దాంతో ఇక్కడ తప్పు జరిగింది ప్రభుత్వం యాక్షన్ తీసుకుంటోంది అన్నదే జనంలోకి వెళ్తుందని, వైసీపీ ఒంటరిగా అవడమే కాకుండా ఇబ్బందుల్లో పడుతుందాని కూటమి పెద్దలు ఊహిస్తున్నారు. మొత్తానికి చంద్రబాబు రైటిస్ట్ పార్టీతో కూటమి కట్టారు. లెఫ్ట్ పార్టీలు కూడా సాఫ్ట్ కార్నర్ తో ఉంటున్నాయి. ఇక కాంగ్రెస్ సైతం ఏమీ అనడంలేదు. దాంతో వైసీపీని మీద తనదైన వ్యూహాలను అమలు చేయడానికి ఇదే తరుణమని కూటమి పెద్దలు భావిస్తున్నారు.

## బొత్స విషయంలో జగన్‌పై తీవ్ర విమర్శలు

ప్రభంజనం ఉన్నా కూడా నాన్ లోకల్ అని విశాఖ వారికి అవకాశం ఇవ్వలేదని ఆనాడు చాలా మంది వైసీపీ నేతలు మనస్ఫూర్తిగా పనిచేయలేదని విమర్శలు వినిపించాయి. ఇపుడు చూస్తే ఆ తప్పుని సరిదిద్దుకోకుండా మరోమారు బొత్సను విశాఖ వైసీపీ మీద రుద్దుతున్నారని అంటున్నారు. నిజానికి ఉమ్మడి విశాఖ ఎమ్మెల్సీ సీటు మీద చాలా మంది వైసీపీ నేతలు ఆశలు పెట్టుకున్నారు అని అంటున్నారు. వారిలో మొదటి వారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఆయన తనకు ఈ పదవి కావాలని చాలా ప్రయత్నం చేశారు అని అంటున్నారు. ఆయన తరువాత చూస్తే మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఉన్నారు. ఆయన సీనియర్, సౌమ్యుడు, మంచి వారు. పక్కా లోకల్. ఆయనకు టికెట్ ఇస్తే విశాఖ రూరల్ జిల్లాను అంతా కలుపుకుని ముందుకు పోయేవారు అని అంటున్నారు. అలాగే 2024లో విశాఖ సౌత్ ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడిన ప్రస్తుత విశాఖ వైసీపీ అధ్యక్షుడు కోలా గురువులు అయితే ఈ సీటు మీద పూర్తిగా ఆశలు పెంచుకున్నారని అంటున్నారు. ఇలా విశాఖలో కీలక నేతలు ఎంతో మంది ఎమ్మెల్సీ విషయంలో పోటీ పడుతూంటే జగన్ మాత్రం తాడేపల్లి లో నిర్వహించిన సమావేశంలో అందరి అభిప్రాయం అని అడిగినా చివరికి బొత్సను ఎంపిక చేయడం మాత్రం ఎవరికీ నచ్చడం లేదు అని అంటున్నారు. జగన్ ఎవరిని ఎంపిక చేసినా విశాఖకు చెందిన వారికి అయితే అందరికీ ఒకేగా ఉండేదని అలా కాకుండా బొత్సని ముందుకు తేవడం ఏంటని అంటున్నారు. మరో వైపు చూస్తే విశాఖలో సరైన నాయకులు లేరా అన్న చర్చ కూడా పార్టీలో అంతర్గతంగా సాగుతోంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో చూస్తే జిల్లాలు దాటించి చాలా మంది నేతలను అటు నుంచి ఇటూ మార్చారు. చివరికి ఆ ప్రయోగం కాస్తా పూర్తి స్థాయిలో బెడిసికొట్టింది. అయినా సరే వైసీపీ అధినాయకత్వం తమ తీరుని మార్చుకోకుండా మళ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అదే విధంగా వ్యవహరించడం ఏ మేరకు సబబు అని అంటున్నారు. బొత్స కుటుంబం మీద జగన్ కి అంత అభిమానం ఉంటే వారికి విజయనగరం జిల్లాలో ఎన్నో అవకాశాలు ఇవ్వవచ్చు కదా అని అంటున్నారు. తమిళ మంత్రి అతి వ్యాఖ్యలు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధి కోటాలో స్థానికేతరులను దింపడం తోనే వైసీపీ రాజకీయ వ్యూహం దారి తప్పిందని అర్థం అవుతోందని అంటున్నారు. వైసీపీ నేతలు పార్టీ కోసం ఎంతో కష్టపడుతున్న పరిస్థితుల్లో వారిని కాదని ఇలా చేయడమేంటి అని కూడా ప్రశ్నిస్తున్నారు. విశాఖలో అసలే రాజకీయంగా వైసీపీ పరిస్థితి ఏ విధంగానూ బాగులేదని గుర్తు చేస్తున్నారు. అలాంటి చోట ఈ తరహా నిర్ణయాలు తీసుకోవడం సబబేనా అన్న చర్చ సాగుతోంది. వైసీపీలో నివురు గప్పిన నిప్పులా రాజుకుంటున్న అసంతృప్తిని సొమ్ము చేసుకునేందుకు కూటమి కచ్చితంగా ప్రయత్నం చేస్తుంది అని అంటున్నారు ఇది ఒక విధంగా వైసీపీకి విశాఖ రాజకీయ జాతకం చెప్పే ఎన్నిక అని అంటున్నారు. . చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## సౌభాగ్య పథకం!

జనసైనికుల్లో మొదలైన పరిస్థితి. సరిగ్గా ఈ సమయంలో హరిరామ జోగయ్య స్పందించారు. ఈ మేరకు ఆయన సీఎం చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు లేఖ రాశారు. ఇందులో భాగంగా... కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో పాటు జనసేన ఇచ్చిన షణ్ముఖ వ్యూహం పథకాలనూ అమలు చేయాలని తన లేఖలో కోరారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలతో పాటు జనసేన ప్రకటించిన షణ్ముఖ వ్యూహం పథకాలు కూడా ప్రజలకు ఎంతో ప్రయోజనకంగా ఉన్నట్లు తెలిపారు జోగయ్య. ఇందులో భాగంగా ప్రధానంగా యువకులకు రూ.10 లక్షల వరకూ సబ్సిడీ ఇచ్చే సౌభాగ్య పథకాన్ని గుర్తుచేసిన జోగయ్య.. ఇది ఎంతో బృహత్తరమైనదని కొనియాడారు. ఈ పథకంపై యువత ఎన్నో ఆశలుపెట్టుకున్నట్లు గుర్తుచేశారు! దీంతో... మరోసారి జనసేన షణ్ముఖ వూహం పథకాలపై చర్చ మొదలైంది. జోగయ్య ప్రస్థావించినట్లు ప్రధానంగా సౌభాగ్య పథకంపై చర్చ పెద్ద ఎత్తున జరుగుతోందని తెలుస్తోంది. మరి ఈ పథకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు స్పందిస్తారా.. లేక, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ఏడాదికి జనసేన షణ్ముఖ వ్యూహాన్ని వాయిదా వేస్తారా అనేది వేచి చూడాలి!

## ఆ హక్కుందా కేటీఆర్ ?

ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడున్నాయి? దమ్ముంటే..రాహుల్.. రేవంత్ రెడ్డిలు అశోక్ నగర్ కు రావాలి. మేమంతా వస్తాం. మీరు ఒక్క ఉద్యోగం ఇచ్చినట్లు అశోక్ నగర్ లో విద్యార్థులు చెబితే.. మేమంతా రాజీనామాలు పెట్టి వెళ్లిపోతాం" అంటూ సవాలు విసిరారు. అంతేకాదు.. తమ ప్రభుత్వంలో ఇచ్చిన 30 వేల ఉద్యోగాలను.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లుగా చెప్పుకోవటం మోసం కాదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి సిటీ సెంట్రల్ లైబ్రరీకి రావాలని.. అక్కడికి వస్తే విద్యార్థులే తరిమి కొడతారన్నారు. అయితే.. ఇక్కడ కేటీఆర్ మాటలకు సంబంధించిన ఒక స్పష్టత ఇవ్వాలి. కేటీఆర్ చెప్పినట్లుగా కేసీఆర్ ప్రభుత్వంలో 30వేల ఉద్యోగాలకు సంబంధించి నియామకాలు పూర్తి చేశారు కానీ.. నియామక పత్రాలు ఇవ్వలేదు. నియామక పత్రాలు ఇస్తే కానీ ఉద్యోగాలు రావు. అవి రావాలంటే ఆర్థిక శాఖలో అనుమతులతో పాటు.. వారి జీతాలకు సంబంధించిన నిధులకు సంబంధించిన పలు నిర్ణయాల్ని తీసుకోవాలి. పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ కేసీఆర్ ఆ పని చేయలేదు. రేవంత్ సర్కారు అధికారంలోకి వచ్చినంతనే.. ఎంపికై నియామక పత్రాలు అందుకోని 30 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేశారు. ఇది పెద్ద విషయం కాదా? అన్నది ప్రశ్న. ఒకవేళ.. అది చాలా సింపుల్ విషయమే అయితే.. కేసీఆర్ సర్కారులో ఆ ప్రక్రియను పూర్తి చేస్తే ఎవరు మాత్రం అడ్డుకునేవారు? చేతిలో అధికారం ఉన్నప్పుడు చేయని పని.. రేవంత్ చేసిన వైనాన్ని పక్కన పెట్టేసి.. రేవంత్ దొంగ పని చేసినట్లుగా వ్యాఖ్యలు చేయటంలోనే కేటీఆర్ రాజకీయం అర్థమవుతుంది. తమిళ మంత్రి అతి వ్యాఖ్యలు ఇక.. తరచూ ముఖ్యమంత్రి రేవంత్ ను అక్కడకు రా.. ఇక్కడకు రా.. తాము కూడా వస్తామని చెప్పే కేటీఆర్.. తాము అధికారంలో ఉన్న పదేళ్లలో ఏ రోజైనా విపక్ష సభ్యులను తీసుకొని వెళ్లి.. ఇప్పుడు సవాలు విసిరినట్లుగా చేశారా? చేసి ఉంటే.. ఈ రోజున రేవంత్ ను సవాలు విసరటంలో అర్థముంది. అందుకు భిన్నంగా సవాలు విసరటం ద్వారా కేటీఆర్ తనను తాను తగ్గించుకుంటున్నారని చెప్పాలి. ఇలా పిలిచే నైతిక హక్కు కేటీఆర్ కు ఉందా? అన్నది పెద్ద ప్రశ్న. పదేళ్లు పవర్ లో ఉన్న వేళలో.. నేల మీద నడవని కేటీఆర్ అంటూ ఆయన మీద పెద్దఎత్తున విమర్శలు ఉన్నాయి. అలాంటి ఆయన.. ఈ రోజున ముఖ్యమంత్రి రేవంత్ అశోక్ నగర్ కు రావాలని సవాలు విసిరే కన్నా.. కాస్తంత టైమిచ్చి ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## రాజమండ్రి రైల్వే స్టేషన్

ఎంపీ పురందేశ్వరి చెప్పారు. స్టేషన్ ఆధునికీకరణ మాత్రమే కాకుండా ఇక్కడకొచ్చే ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఎంపీ పురందేశ్వరి చెప్పారు. పైన ఒక ప్లాజా , అందులో వెయిటింగ్ రూమ్స్, అలాగే మొత్తం అన్ని ఫ్లాట్ ఫార్మ్ కి కనెక్టివిటీ ఉండేలా రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు వస్తాయని ఆమె సూచించారు. పెరుగుతున్న రాజమండ్రి సిటీ చూస్తే మొత్తం తూర్పు రైల్వే స్టేషన్ వైపు ఉందని, అక్కడ వంద అడుగుల రోడ్డుతో పాటు అనుసంధానంగా,రెండు రోడ్లు కూడా ఉన్నాయని అందుచేత భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని తూర్పు వైపు అభివృద్ధి చేయడం గురించి చర్చించినట్లు ఆమె చెప్పారు. 2027పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు పూర్తిచేయమని కోరినట్లు ఆమె తెలిపారు. కొవ్వూరు, అనపర్తి స్టేషన్లో మరికొన్ని రైళ్లు ఆపాలని కోరామన్నారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని ఢిల్లీలో కల్సి సమస్యల గురించి చర్చించిన వెంటనే స్పందించి, అధికారుల బృందాన్ని పంపిస్తానని , మీ ఆలోచనలు తెలియజేయాలని అక్కడ మీరంతా ఎలా కావాలనుకుంటారో చెబితే వాటిని ఆమోదిస్తానని చెప్పారని ఆమె వివరించారు. అందుకే ముందుగా రైల్వే మంత్రికి ధన్యవాదాలు చెబుతుట్లు ఆమె తెలిపారు. సానుకూల వాతావరణంలో జరిగిన సమావేశంలో తాము చెప్పినవాటికి డిఆర్ ఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. డిఆర్ఎం కి, వారి బృందానికి కూడా ధన్యవాదాలు ఎంపీ పురందేశ్వరి తెలిపారు. డిఆర్ఎం నరేంద్ర పాటిల్ మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేల సూచనలు తీసుకున్నామని, అన్నింటినీ క్రోడీకరించి, రాజమండ్రి స్టేషన్ ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. రైల్వే స్టేషన్ తూర్పు వైపు కూడా అభివృద్ధి చేస్తామన్నారు.రాజమండ్రి రోడ్డు కమ్ రైలు వంతెన పై భారీ వాహనాలు నిషేధించమని జిల్లా అధికారులకు స్పష్టంగా చెప్పామన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ తూర్పు రైల్వే స్టేషన్ రోడ్డును విస్తరణ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైల్వే, మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. హేవలాక్ వంతెన పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తామని వివరించారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనేక రకాల ముడిసరుకుల దిగుమతి దృష్టిలో ఉంచుకుని బిక్కవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని కోరగా,డిఆర్ ఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. కేశవరం దగ్గర ఆర్ వోబీ ఏర్పాటు చేయాలనీ కోరగా , సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఇందుకు ల్యాండ్ ఎక్విజిషన్ చేయడానికి కృషి సాగిస్తామని చెప్పారు.

సినీ వాయిస్ CINEMA



ప్రస్తుతం కూడా ఈ అమ్మడి చేతిలో అయిదు ఆరు సినిమాలు ఉన్నాయి. కందా నాల్ ముదల్ అనే తమిళ సినిమాతో 2005 లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ ఆండ్రియా జర్మియా. ఈ అమ్మడు తమిళంతో పాటు తెలుగు మరియు మలయాళ సినిమా ఇండస్ట్రీ లో అనేక సినిమాలు చేయడం ద్వారా సౌత్ ఇండియాలో మోస్ట్ పాపులర్ హీరోయిన్స్ జాబితాలో నిలిచింది. ప్రస్తుతం కూడా ఈ అమ్మడి చేతిలో అయిదు ఆరు సినిమాలు ఉన్నాయి. మరి కొన్ని చర్చల దశలో ఉన్నాయి. టాలీవుడ్ తో పోల్చితే ఈ అమ్మడికి ఇతర భాషల్లో ఎక్కువ ఆఫర్లు వచ్చాయి. చేసిన ప్రతి పాత్రకు న్యాయం చేసే విధంగా అందాల ఆరబోత చేసే ఈ అమ్మడు సోషల్ మీడియాలో సందడి

## బీచ్‌లో అందాల సందడి

చేస్తుంది. తాజాగా బీచ్ లోని ఒక చెట్టు కింద సేద తీరుతూ అందాల ఆరబోత చేసిన జర్మియా ఫోటోలు వైరల్ అవుతున్నాయి. నడుము అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షో చేయడంతో పాటు పొట్టి నిక్కర్ ధరించి థైస్ అందాలను చూపిస్తున్న ఈ అమ్మడి అందం కు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. కాస్త బొద్దుగా ఉండే ఈ అమ్మడి అందం ఏ ఔట్ ఫిట్ లో అయినా భలే ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ముందు ముందు టాలీవుడ్ లో ఈ అమ్మడు బిజీ అవ్వాలని తెలుగు నెటిజన్స్ కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు అన్ని కూడా తమిళ సినిమాలే.

## కాజల్ సర్ ప్రైజ్!



పెళ్లైన తర్వాత తనలో వచ్చిన మార్పులు...పిల్లలు కలిగిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్నింటిని పరిగణ లోకి తీసుకుని కొత్త సినిమా లకు కమిట్ అవుతు న్నట్లు తెలిపింది. చందమామ కాజల్ అగర్వాల్ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గా అవకాశాలు అందుకుంటుంది. అలాగే లేడీ ఓరియేం టెడ్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సోలో గానూ సత్తా చాటేలా ముందుకు కదులుతుంది. కానీ వృత్తిపరంగా తాను తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. పెళ్లైన తర్వాత తనలో వచ్చిన మార్పులు...పిల్లలు కలిగిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్నింటిని పరిగణ లోకి తీసుకుని కొత్త సినిమాలకు కమిట్ అవుతున్నట్లు తెలిపింది. ఈ క్రమంలో కంపర్ట్ జోన్ లోనే సినిమాలు చేస్తాను తప్ప..సాహసాలు మాత్రం చేయలేని కరాఖండీగా చెప్పేసింది. నటిగా కంటే ఓ బిడ్డకు తల్లిగా ఉండటం ముఖ్యమని...బేబి పుట్టిన తర్వాత తనలో వచ్చిన మార్పుగా చెప్పు కొచ్చింది. సాహసాలు చేసి ఇప్పుడు కొత్తగా సాధించేది ఏమి ఉంటుందన్నట్లు మాట్లాడింది. ప్రస్తుతం కాజల్ సత్యాభామ అనే లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. కాజల్ కెరీర్ లో ఇదే తొలి ఉమెన్ సెంట్రిక్ చిత్రం. ఈ సినిమా హిట్ అయితే లేడీ భామగా బాక్సాఫీస్ వద్ద సోలో గా సత్తా చాటే నాయిక అవుతుంది. ఈ క్రమంలో సన్నివేశాల కోసం రిస్క్ లు సైతం తీసుకుంటుందని అంతా భావించారు. కానీ కాజల్ మాటల్ని బట్టి సినిమా కోసం అంతగా రిస్క్ చేయలేదని అంతా భావించారు. కానీ ఆ చిత్ర నిర్మాత మాత్రం యాక్షన్ సన్నివేశాల్లో ఎలాంటి డూప్ లేకుండా నటించినట్లు చెప్పారు. సన్నివేశాల్లో సహజత్వం కోల్పోకుండా ఉండాలంటే డూప్స్ ఉండకూదని కాజల్ ధైర్యంగా ముందుకొచ్చి ఆ సన్నివేశాలు చేసినట్లు చెబుతున్నారు. ఈ యాక్షన్ సన్నివేశాల్ని కాజల్ కి ఇబ్బంది లేకుండా డూప్ తోనే షూట్ చేయాలను కున్నారుట. కానీ కాజల్ ఎలాంటి డూప్ లేకుండా చేసి సర్ ప్రైజ్ చేసిందని, ఎంతో ధైర్యంగా ఆ సన్నివేశాలు చేసిందని నిర్మాత ప్రశంసిం చారు.

## ఆమెతో నాకు ఏ సమస్య రాలేదు..!



వంద కోట్లకు పైగా వసూళ్లు చేసిన అరణ్మనై సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో తమన్నా మీడియా ముందుకు వచ్చింది. మిల్కీ బ్యూటీ తమన్నా మరో బ్లాక్ బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. తమిళ సూపర్ హిట్ ఫ్రాంచైజీ అయిన అరణ్మనై 4 లో రాశి ఖన్నా తో కలిసి తమన్నా స్క్రీన్ షేర్ చేసుకుంది. వంద కోట్లకు పైగా వసూళ్లు చేసిన అరణ్మనై సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో తమన్నా మీడియా ముందుకు వచ్చింది. రాశిఖన్నాతో కలిసి వర్క్ చేయడం పై మిల్కీ బ్యూటీ స్పందించింది. సాధారణంగా ఒకే సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటించడం వల్ల ఏదో ఒక విషయంలో సమస్యలు వస్తాయి. కానీ నాకు మాత్రం రాశి ఖన్నా తో ఎలాంటి సమస్య రాలేదు అంటూ తాజా ఇంటర్వ్యూలో మిల్కీ బ్యూటీ తమన్నా చెప్పుకొచ్చింది. ఇంకా తమన్నా మాట్లాడుతూ... ఒక సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారంటే ఖచ్చితంగా ప్రేక్షకులు వారి ఇద్దరి నటనను పోల్చుతూ చూస్తారు. అలా పోలిక ఉంటుందనే ఉద్దేశ్యంతో ముందు నుంచి ఇద్దరం కూడా చాలా కష్టపడి వర్క్ చేశాం. ఒకరికొకరం చర్చించుకుంటూ నటించాం. ఇద్దరిలో కూడా బాగా నటించాలనే తపన పెరిగింది. అరణ్మనై లో నేను మరియు రాశి కలిసి ఒక పాటలో కనిపించాం. ఆ పాటలోని డాన్స్ స్టెప్స్ ను పోటా పోటీగా వేసేందుకు ప్రయత్నించాం. అందుకే ఇద్దరి కాంబో కు మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా మా సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటి వరకు వచ్చిన అరణ్మనై నాలుగు పార్ట్ లు కూడా మంచి విజయలను సొంతం చేసుకున్న నేపథ్యంలో ఈ ఫ్రాంచైజీ లో అయిదవ భాగం త్వరలోనే మొదలు పెట్టే ఉద్దేశ్యంతో మేకర్స్ ఉన్నట్లుగా తమిళ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. తెలుగు లో అరణ్మనై ను 'బాక్' గా విడుదల చేశారు. టాలీవుడ్ కి చెందిన ఈ ఇద్దరు ముద్దుగుమ్మల కారణంగా బాక్ కి మంచి పబ్లిసిటీ దక్కింది.

### గోదావరి బ్యాక్ డ్రాప్ తో

# 'కమిటీ కుర్రోళ్ళు'

### ఈమూవీ అందరినీ ఆకట్టుకుంటుంది

### దర్శకుడు యదువంశీ, నిర్మాత నిహారిక కొణిదెల వెల్లడి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్ని వర్గాలను అలరించే రీతిలో అన్ని హంగులతో కమిటీ కుర్రోళ్ళు మూవీ గోదావరి బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కించినట్లు నిహారిక కొణిదెల ప్రొడక్షన్స్ అధినేత, నటి నిహారిక , చిత్ర దర్శకుడు యదువంశీ చెప్పారు. ఈ మూవీలో అందరూ కొత్తవాళ్లను పరిచయం చేయడం ద్వారా అనుకున్న నటనను రాబట్టామని చెప్పారు. ఈ చిత్రం తప్పనిసరిగా విజయవంతమవు తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. సందీప్ సరోజ్, తేజస్వి రావు, ప్రసాద్ బెహరా, త్రినాధ్ వర్మ, టీనా శ్రావ్య, యస్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, రాధ్య సురేష్, తదితరులతో సహా 11మంది నూతన నటీనటులు నటించిన కమిటీ కుర్రోళ్ళు మూవీ ఈనెల 9న వరల్డ్ వైడ్ థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్ వర్క్ లో భాగంగా చిత్రబృందం రాజమహేంద్రవరం విచ్చేసింది. కొణిదల పద్మజ ఈ మూవీని నిర్మించారు. ఈసందర్భంగ స్థానిక హోటల్ షెల్టాన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో దర్శకుడు యదువంశీ మాట్లాడుతూ రైటర్ గా పనిచేసిన తాను ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. గోదావరి జిల్లాల్లో జరిగే జాతరలు, ఉత్సవాలు, ఎన్నికలు ఇలా అన్ని అంశాల్లో యువత పాల్గొని ఏవిధంగా వ్యవహరిస్తారో అన్నీ ఈ మూవీలో ఉంటాయని ఆయన వివరించారు. నిహారిక మాట్లాడుతూ యదువంశీ ఈ కథతో చాలాచోట్ల తిరిగి తన దగ్గరికి రావడంతో ఎలాంటి కథ కోసం చూస్తున్నానో అదే వచ్చిందని వెంటనే షూటింగ్ ప్రారంభించి పూర్తిచేశామని తెలిపారు. అందరూ కొత్తవాళ్ళు అయినప్పటికీ బాగా నటించారని, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని ఆమె తెలిపారు. ప్రస్తుతం లో బడ్జెట్ చిత్రాలనే ఎంచుకుంటున్నానని , తగిన కథ, అవకాశం లభిస్తే, రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ లతో కూడా సినిమాలు తీయాలని ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రమేష్ మాట్లాడుతూ వర్క్ షాప్ పెట్టి మరీ నటన రాబట్టామని, అందరూ బాగా చేసారని, మంచి సినిమా అవుతుందని చెప్పారు. నటి తేజస్వి రావు మాట్లాడుతూ రాజమండ్రికి చెందిన తనకు ఈ మూవీలో ఛాన్స్ రావడం ఆనందంగా ఉందన్నారు. నటుడు ప్రసాద్ బెహరా మాట్లాడుతూ ఈ మూవీలో పెద్దోడు పాత్రలో, అమాయకంగా నటించే అవకాశం వచ్చిందని, ఈ మూవీ అందరినీ అలరిస్తుందని అన్నారు. నటుడు సందీప్ సరోజ్ మాట్లాడుతూ ఈ సినిమాలో నటించే అవకాశం రావడం మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉందన్నారు. కాగా ఈ సినిమా హక్కులు తూర్పుగోదావరి జిల్లాకు జే ప్రవీణ్ తీసుకుని శ్రీ లాస్య ఫిలిమ్స్ కి అందించారు.



### నిధుల దుర్వినియోగంపై

## విచారణకు ఆదేశం



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మేజర్ పంచాయితీ అయిన రఘుదేవపురం పంచాయతీ పరిధిలో 2013-2018 మధ్య పాలకవర్గం నాయకులు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేశారని ఫిర్యాదు పై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయని న్యాయవాది చిడిపి నకుల సురేష్ తెలియజేశారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. ఆ శాఖ నుంచి జిల్లా కలెక్టర్ డి పి ఓ కు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చాయన్నారు.

### చికిత్స పొందుతూ

## తాపీ మేస్త్రి మృతి



**కొత్తపేట రావులపాలెం విశ్వం వాయిస్ న్యూస్ :** లక్ష్మీ పోలవరం గ్రామానికి చెందిన ఇన్న నాగ వీర వెంకటేశ్వరరావు తాపీ మేస్త్రి గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకు న్నట్లు ఇతనికి ఒక అమ్మాయి అబ్బాయి సంతానమైనట్లు గురు వారం తేదీ రాత్రి తన పనీ ముగించుకుని రావులపాలెం నుండి తన ఇంటికి లక్ష్మీ పోలవరం వెళుతుండగా మార్గమధ్యంలో సుందర్ నగర్ వద్ద యన్ హెచ్ 216 ఎ రోడ్డు దగ్గర తను నడుపుతున్న మోటార్ సైకిల్ ఏ పి. సి ఎల్ 0169 గ్లామర్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్రమైన గాయాలు అయినట్లు వైద్య నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి నందు జాయిన్ చెయ్యగా చికిత్స పొందుతూ చనిపోయినట్లు మృతుడి భార్య ఎన్న నాగ సూర్య దుర్గాదేవి ఇచ్చిన రిపోర్ట్ పై రావులపాలెం ఎస్సై ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నాము అని తెలియజేశారు.

### రఘుదేవపురం పంచాయతీలో

## కాండ్రు శ్రీనివాసరావు మీడియా సమావేశం



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం పంచాయతీ ఆఫీసులో టిడిపి నాయకులు కాండ్రు శ్రీనివాసరావు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ 2013 ఆగస్టు నుండి 2018 ఆగస్టు వరకు పంచాయితీ ఉపసర్పంచ్ గా ఉన్నాను .ప్రస్తుతం 2021నుండి పంచాయతీ 10వ వార్డు నెంబరు అయిన నాపై చిడిపి నకుల సురేష్ నకుల సురేష్ న్యాయవాది చేసిన ఆరోపణలు ఖండించుచున్నాను నిధులు సబ్ ప్లాన్ నిధులు 2013వ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం లో రెండు కోట్ల 25 లక్షలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రఘుదేవపురం పంచాయితీకి మంజూరు అయ్యాయి. రవీంద్ర కాలనీ ఎస్సీ, ఎస్టీ ఏరియాలో 37 లక్షలు రోడ్లు డ్రైనేజీకి, అప్పటి ఐదో వార్డ్ ఎస్సీ వార్డులో 33 లక్షలు, రఘుదేవపురంలో కంచుమర్తి వారి పేటలో 32 లక్షలు, రాపాక ప్రైమరీ స్కూల్ దగ్గర 26 లక్షల, రాపాక కాలనీ ప్రక్కన ఎస్సీ ఏరియా 24 లక్షలు, నల్లగొండలో 63 లక్షలు రోడ్లు, ప్రఘుదేవపురం స్మశానానికి వెళ్లే రోడ్డుకు ఆరు లక్షలు, రఘుదేవపురం రైస్ మిల్ ప్రక్కన రోడ్లకు డ్రైనేజీలకు నాలుగు లక్షలు అప్పటి పాలకవర్గం 2014-2016 వరకు తీర్మానంతో చేశారు. లేఔట్లు 2013 ఆగస్టు నుండి 2018 ఆగస్టు రఘు దేవపురంలో వేసిన లేఔట్లకు పంచాయితీ అనుమతి ఇవ్వలేదు. ఏ విధమైన ఇసుక ర్యాంపులు నిర్వహించలేదని తెలియజేశారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com